ప్రజాశక్తి

శుక్రవారం 8 డిసెంబరు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

అపార నష్టం

ఆందోళనలో ధాన్యం, మిర్చి, మునగ రైతులు

నందిగామ మండలం పల్లగిరిలో నేలకొరిగిన వరి పనలు; కంచికచర్లలో నేలవాలిన మునగ

ప్రజాశక్తి- నందిగామ : మిచౌంగ్ తుపాను ప్రభావంతో ఎడ తెరిపి లేకుండా కురిసిన అకాల వర్షాలు, గాలులకు నందిగామ ప్రాంతంలో రైతులకు అపార నష్టం వాటిల్లింది. దీంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. వేలాది ఎకరాల్లో వరి పంటలు నేలకొరగటంతో రైతులు తల్లడిల్లిపోతున్నారు. నందిగామ మండలం పల్లగిరి, మాగల్లు గ్రామాల్లో వరి గూడులు వర్షం నీటిలో మునిగాయి. పల్లగిరిలో ధాన్యం పూర్తిగా తడిసి పోవడంతో నీళ్లు ఒడిసి పట్టి ఆరబెడు తున్నారు. నందిగామ నియోజకవర్గంలో సుమారు 20 వేల ఎకరాలలో రైతులు వరి సాగుచేశారు. ఎకరానికి రూ.45 వేల వరకు పెట్టుబడి పెట్టారు. నందిగామ మండలం కంచల, పల్లగిరి, కమ్మవారిపాలెం, రాఘవాపురం, దాములూరు, కమ్మవారిపాలెం తదితర ప్రాంతాల్లో వరి పంట పూర్తిగా తడిసిపోయింది. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. పత్తి పంట కూడా పూర్తిగా తడిసి పోవటంతో పంట తమ చేతికి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. నందిగామ మండలంలో సుమారు 25 వేల ఎకరాల్లో పత్తి పంట పూర్తిగా తడిసిపోయింది.

మునగ తోటలు ధ్వంసం

ప్రజాశక్తి - కంచికచర్ల : తుపాను ప్రభావంతో కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో సాగుచేసిన మునగ పంటలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సుమారు 200 ఎకరాల్లో సాగు చేసిన మునగ పూత, పిందె దశలో ఉంది. మరో 20 రోజుల్లో పంట చేతికి వచ్చే దశలో ఉండగా ఈదురు గాలులతో కూడిన వర్షానికి మునగ చెట్లు పడిపోయాయి. కొన్ని చోట్ల చెట్లు విరిగిపోయాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో మిర్చి పంటకు కూడా అపార నష్టం వాటిల్లింది. మిర్చి పొలాల్లో వరదచేరింది. ఈదురు గాలులకు మిర్చి మొక్కలు పడిపోయి పూత, పిందె రాలిపోయింది.

12 ఎకరాల్లో మిర్చిని నష్టపోయా

కిలారు వంశీ, కౌలు రైతు, పల్లగిరి గ్రామం

పల్లగిరిలో 12 ఎకరాల్లో మిర్చి సాగు చేసి తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయా. ఎకరానికి లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లింది. దెబ్బ తిన్న పంటలకు నష్టపరిహారం అందించాలి. ఎకరానికి రూ.50 వేల వరకు పరిహారం ఇవ్వాలి. ప్రభుత్వం ఆదుకోవాలి.

వరి పంట పూర్తిగా తడిసిపోయింది

దానియేలు, రైతు, పల్లగిరి గ్రామం

పల్లగిరి ఎత్తిపోతల పథకం కింద ఐదెకరాలు కౌలుకు తీసుకుని వరి సాగు చేశాను. పంట పూర్తిగా తడిసి పోయి నేలకొరిగింది. చేతికి వచ్చే పరిస్థితి లేదు. ఎకరానికి రూ.45 వేల వరకు పెట్టుబడి పెట్టాను. ప్రభుత్వం సాయం చేయాలి.

ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలి

కటారపు గోపాల్, సిపిఎం నాయకులు

అకాల వర్షాలకు దెబ్బ తిన్న పంటలకు ఎకరానికి రూ.50 వేల వరకు నష్టపరిహారం ఇవ్వాలి. బాధిత రైతులను ప్రభుత్వం పూర్తిగా ఆదుకోవాలి.

దుర్గగుడి అభివృద్ధి పనుల శంకుస్థాపన శిలాఫలకం వద్ద సిఎం జగన్ తదితరులు; దుర్గమ్మ చిత్ర పటం అందిస్తున్న దుర్గగుడి అధికారులు (కింద)

వార్త మెయిన్‌లో

దుర్గగుడి అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన

రహదారులకు తుపాను దెబ్బ

195.36 కిలోమీటర్ల మేర రోడ్లు ధ్వంసం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

మిచౌంగ్ తుపాను తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. తుపాను కారణంగా అసలే అంతత మాత్రంగా ఉన్న రహదారులు మరింత దెబ్బతిన్నాయి. భారీ వర్షాల కారణంగా కృష్ణాజిల్లాలో 36 ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ రహదారులు దెబ్బతిన్నాయి. ఆర్‌అండ్‌బి రహదారులు 143.85 కిలోమీటర్ల మేర దెబ్బతిన్నాయి. ఈ రహదారుల తాత్కాలిక మరమ్మతులకు రూ.12.41 కోట్లు అవసరం కాగా, పూర్తిస్థాయిలో అభివద్ధి చేయడానికి రూ.93.90 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. అలాగే పంచాయతీరాజ్ రహదారులు 51.9 కిలోమీటర్ల మేర దెబ్బతినగా, తాత్కాలిక మరమత్తులకు రూ.5.99 కోట్లు అవసరం కాగా, పూర్తిస్థాయిలో అభివద్ధి చేయడానికి రూ.21 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. అలాగే మొత్తం 29 సబ్‌స్టేషన్ల పరిధిలో 199 విద్యుత్ స్తంభాలు, 25 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. విద్యుత్ సంస్థకు రూ.1.84 కోట్ల మేర నష్టం వాటిల్లింది.

పారదర్శకంగా పంట నష్టం వివరాల సేకరణ

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : రైతులెవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పంట నష్టాలను అంచనా వేసి పెట్టుబడి రాయితీ అందిస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు వెల్లడించారు. మిచౌంగ్ తుపాను నేపథ్యంలో కురిసిన వర్షాలు, పంటలు, రహదారులు తదితరాలపై చూపిన ప్రభావంపై సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డి గురువారం సాయంత్రం తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రహదారుల మరమ్మతులు, పారిశుధ్యం చర్యలు, పంట నష్టం జరక్కుండా తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై మార్గనిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ తుపాను నేపథ్యంలో భారీ వర్షాల వల్ల ముంపునకు గురైన పంట పొలాల నుంచి పూర్తిస్థాయిలో నీరు బయటకు పంపుతామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పంట నష్టాలను అంచనా వేసేందుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 34,716 ఎకరాల్లో వరి, 1668 ఎకరాల్లో పత్తితో పాటు మొత్తం 39,413 ఎకరాల్లోని వివిధ పంటలు ఒరగడం, ముంపునకు గురికావడం, పాక్షికంగా ముంపునకు గురికావడం జరిగాయని అన్నారు. వర్షాలు తగ్గిన వెంటనే పొలాల నుంచి నీరు సాఫీగా బయటకు పోయేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందుకోసం అవసరం మేరకు జేసీబీలను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తోందని.. ఏ ఒక్క రైతూ నష్టపోకూడదనే ఉద్దేశంతో ఏ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోపే పరిహారం అదిస్తోందని కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు. ఈసమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.నాగమణెమ్మ, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ డిల్లీరావుకు వినతిపత్రం అందిస్తున్న ఆంజనేయులు, కళ్యాణ్

తుపాను బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కలెక్టర్, జెడిలకు రైతు, వ్యకాసం నేతల వినతి

ప్రజాశక్తి - విజయవాడ : తుపాను కారణంగా నష్టపోయిన రైతులను, ప్రజలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి పగడాల వీరాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు గురువారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. ఈసందర్భంగా (మిగతా 6లో)

'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' వాహనానికి గవర్నర్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో గురువారం గవర్నర్ అబ్దుల్ నజీర్.. పట్టణ ప్రాంత వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత ఆయన...ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐఈసీ) వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఐఈసీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, జన ఔషధి సుగమ్ పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0, పీఎం ఆవాస్ యోజన తదితర స్టాళ్లను సందర్శించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. సమాజానికి విశేష సేవలందించిన వారిని సత్కరించారు. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేయించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో సందేశాన్ని కూడా ప్రదర్శించారు. ప్రభుత్వ విజయాలను తెలిపే వీడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్, విఎంసి మేయర్ రాయన భాగ్యలక్ష్మి, జడ్‌పి ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఎంఎల్‌సి రుహుల్లా, జెసి డాక్టర్ పి.సంపత్ కుమార్, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండో ప్రపంచ యుద్ధంలో సైనికునిగా సేవలందించిన 98 ఏళ్ల నాగభూషణం, సేంద్రీయ వ్యవసాయానికి కృషి చేస్తున్న మైలవరం రైతు మధుసూదన్‌రెడ్డిలను గవర్నర్ సత్కరించారు. ఉజ్వల యోజన ఉచిత ఎల్‌పిజీ కనెక్షన్లను, ఆయుష్మాన్ భారత్, స్వానిధి కార్డులను కూడా లబ్ధిదారులకు అందజేశారు.

వాహనాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ నజీర్

నందిగామలో వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

వత్సవాయిలో...

విస్సన్నపేటలో...

అవనిగడ్డలో...

చల్లపల్లిలో...

గుడ్లవల్లేరులో...

కంకిపాడులో...

పంటలను పరిశీలిస్తున్న నందిగామ ఎంఎల్ఏ

పెనుగంచిప్రోలులో ఎంఎల్ఏ ఉదయభాను

కంచికచర్లలో తంగిరాల సౌమ్య

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోండి

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నేతల పర్యటనలు

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యటించారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.

ప్రజాశక్తి-నందిగామ: తుపాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ అధికారి సాయిబాబుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.గోపాల్ మాట్లాడుతూ నందిగామ మండలంలోని వరి, మిర్చి, పత్తి పంటలు బాగా దెబ్బతిన్నాయన్నారు. ప్రధానంగా చెరుకుంపాలెం పెద్దవరం, అడివిరావులపాడు, లింగాలపాడు, పల్లగిరి, రామిరెడ్డిపల్లి గ్రామాల్లో మిర్చి దెబ్బతిందని తెలిపారు. ఎకరానికి లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు నష్టపోయారని చెప్పారు. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, రైతు సంఘం నాయకులు యర్రా శ్రీను, గోపినాయక్, లాజర్, రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు. తుపాను ప్రభావంతో దెబ్బతిన్న మాగాణి, మిర్చి, పత్తి తదితర పంటలకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని నందిగామ ఎంఎల్ఏ మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. పొక్కునూరు, కాసరబాద, కొడవటికల్లు, ఉస్తేపల్లి గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను గురువారం ఆయన పరిశీలించారు. జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి పంట నష్ట పరిస్థితులను స్వయంగా తెలియజేశారు. నందిగామ పట్టణంలో దెబ్బ తిన్న ప్రాంతాలలో, ఒకటో వార్డులో మున్సిపల్ కమిషనర్ ఎస్.జయరాం పర్యటించారు. ఆయా ప్రాంతాలలో జరుగుతున్న, మలాతిన్ పిచికారి, కల్వర్ట్‌ల వద్ద ఫాగింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పాకాలపాటి కృష్ణ పాల్గొన్నారు. మిర్చి రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తోటరావులపాడు, చింతలపాడు తదితర గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో మిర్చి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మన్నేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ, రెవెన్యూ అధికారులు వెంటనే పంట నష్టం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు సయ్యద్ కాజా, షేక్ మౌలాలి, షేక్ అమీన్షా, సయ్యద్ హుస్సేన్, నాగవరపు శరత్‌కుమార్, సయ్యద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల:** ఈదురు గాలులతో కూడిన వర్షానికి దెబ్బతిన్న మిర్చి పంటలను ఉద్యానవన శాఖ అధికారి నీలిమ పరిశీలించారు. మండలంలోని గండేపల్లి, వేములపల్లి, యస్ అమరవరం గ్రామాల పరిధిలో మిర్చి తోటలు బాగా దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న మిర్చి తోటలను రైతులతో కలిసి పరిశీలించిన ఆమె, పంటను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన సశ్యరక్షణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. పొలాల్లో నీరు నిల్వ చేరకుండా చూడాలన్నారు. తుపాన్ వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య డిమాండ్ చేశారు. పరిటాలలో పొలాలను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న 300 ఎకరాల్లో, వరి 700 ఎకరాల్లో నీటిపాలై రైతులు కన్నీరు కారుస్తుంటే ఏ ఒక్క అధికారి కానీ ఎమ్మెల్యేగానీ పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కోగంటి బాబు, మాగంటి బాబు, మాగంటి చిన్న పుల్లారావు, మాగంటి అబ్బాయి తదితరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** దెబ్బతిన్న పంటలను సహాయ వ్యవసాయ సంచాలకులు కె శశికళ, మండల వ్యవసాయ అధికారి రెంటపల్లి సురేష్ పరిశీలించారు. అధిక వర్షాల వల్ల మొక్కజొన్నలో పెరుగుదల లోపిస్తుందని, బూస్టర్ డోస్ కింద 50 కేజీల యూరియా, 20 కేజీల పొటాష్ వేసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో వైస్ ఎంపీపీ పాటిబండ్ల శ్రీనివాసరావు, వైసీపీ కన్వీనర్ బలగాని తిరుపతి రావు, కునపరాజుపర్వ గ్రామ సర్పంచ్ మాతంగి వెంకటేశ్వర రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు దివ్య, రాజు పాల్గొన్నారు. తాడిగూడెం వరి పనలను టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి నాగేశ్వరరెడ్డి, విజయబాబు పాల్గొన్నారు. **గంపలగూడెం:** తుపాను దెబ్బకు కుదేలైన ప్రతి రైతును కాపాడుతూ, ప్రతి ఎకరాకు పరిహారం చెల్లించాలని తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు చింతలపాటి వెంకటకృష్ణ డిమాండ్ చేశారు. దెబ్బతిన్న పత్తి, మిర్చి, వరి తదితర పంటలను గురువారం జనసేన బందం గొల్లపూడి, ఆర్లపాడు, ఊటుకూరు తదితర గ్రామాల్లో పర్యటించి పరిశీలించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో రైతులు కుదేలైనట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనాలు తయారు చేయించాలని కోరారు. అనంతరం స్థానిక తహసిల్దార్ జి.బాలకృష్ణారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. **పెనుగంచిప్రోలు:** రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ ప్రతి రైతును ఆదుకుంటామని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని ముచ్చింతాల, అనిగండ్లపాడు, గుమ్మడిదూరు గ్రామాలలో దెబ్బతిన్న వరి పొలాలు, ధాన్యం రాశులను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాన్ కారణంగా కురిసిన వర్షాలకు చేతికి వచ్చిన పంటలు దెబ్బతినడం బాధాకరమన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వర్షపు నీరు తగ్గిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేస్తారని తెలిపారు. **విస్సన్నపేట:** పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. వరి, మొక్కజొన్న, మిర్చి, పత్తి, మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. పంటలను పరిశీలించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజ్, పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం, రైతు సంఘం కార్యదర్శి గద్దల రామకృష్ణ, పులిబల్ల ఏడుకొండలు, నక్క చిట్టిబాబు, వినుకొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు. తాతకుంట్ల గ్రామంలో టిడిపి నాయకులు పర్యటించి పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడా రాజశేఖర్, వీరమాచనేని కృష్ణప్రసాద్, కోలేటి రంగారావు, దమ్మలపాటి సాంబశివరావు, దమ్మలపాటి మురళీకృష్ణ, కావిటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **వత్సవాయి:** కంభంపాడు గ్రామంలో వర్షానికి దెబ్బతిన్న మిర్చి పంట పొలాలను టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొఠారు సత్యనారాయణ ప్రసాద్, వడ్లమూడి రాంబాబు, జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, వుయ్యూరి అప్పారావు, చావా శాంతిబాబు తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు:** పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జి బోడే ప్రసాద్ డిమాండ్ చేశారు. కంకిపాడు మండలం యార్లగడ్డగూడెంలో తుఫాను కారణంగా మునిగిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ - జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ముప్పా రాజా,మండల పార్టీ అధ్యక్షులు రవీంద్ర , టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికష్ణ, కొణతం సుబ్రమణ్యం పాల్గొన్నారు. **అవనిగడ్డ:** తుఫాను వల్ల కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ 40 వేల చొప్పున పరిహారం అందించాలని టిడిపి- జనసేన పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని బోదుమూడి గ్రామంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కష్ణా జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండ లి వెంకట్ రామ్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** మండలంలో మిచౌంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాలోని పంట పొలాలను గుడివాడ టిడిపి పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము గురువారం పరిశీలించారు. అంగలూరు, చంద్రాల గ్రామంలో పూర్తిగా నీట మునిగిన వరి పొలాలను రైతులు వెనిగండ్ల రాము చూపించారు. స్థానిక రైతు భరోసా కేంద్రానికి వెళ్లి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రైతులు పాల్గొన్నారు. **చల్లపల్లి:** మండలంలోని వివిధ గ్రామాల్లో మీచౌంగ్ తుఫాన్ వలన దెబ్బ తిన్న పంట పొలాలను జనసేన నాయకులు మండలంలో వివిధ గ్రామాలలో పర్యటించి పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, చల్లపల్లి మండల అధ్యక్షులు చోడగం విమల్ కష్ణా పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్:** మచిలీపట్నం మండల పరిధిలో బుద్దాల పాలెం,బొర్రపోతు పాలెం గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలను జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, జన సైనికులు పాల్గొన్నారు.

వరద నీరు తొలగింపునకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మిచౌంగ్ తుఫాను వలన పంట పొలాల్లోకి చేరిన వరద నీటిని వెంటనే తొలగించేందుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డి ఆర్ ఓ పెద్ది రోజా, జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తుఫాను సహాయక చర్యలు, ధాన్యం సేకరణ, ఓటర్ల జాబితా సవరణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను వలన వరి పంటలు వరద నీటిలో మునిగాయన్నారు.ఆ పంట పొలాల్లోని నీటిని తక్షణమే బయటకు పంపించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా మేజర్, మీడియం మురుగునీటి కాలువలలో (డ్రెయిన్లు) వర్షపు నీటి ప్రవాహం సజావుగా సాగాలని కలుపు మొక్కలు, చెత్తలు ఉండటంతో సరిగా ప్రవాహం జరగక పంట పొలాల్లోకి నీరు వస్తోందన్నారు. మురుగునీటి కాలువల నిర్వహణ సరిగా లేదని దీంతో పంట పొలాల్లోకి నీరు చేరుతోందన్నారు.సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు వెంటనే స్పందించి మేజరు, మీడియం మురుగునీటి కాలువలలో వరద నీటి ప్రవాహం సాఫీగా సాగేలా కలుపు మొక్కలను, చెత్తను వెంటనే తొలగించే పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు.ఈ టెలికాంక్షన్స్ లో ఆర్డీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శుక్రవారం 8 డిసెంబర్ 2023

నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకోవాలి

- నీటమునిగిన పంట పొలాలను పరిశీలించిన సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు

గుడివాడలో...

ఉంగుటూరులో...

ప్రజాశక్తి - గుడివాడ : మిచౌంగ్ తుఫాన్ వెళ్ళి రెండు రోజులు గడిచినా పంట పొలాలలో నేటికీ నీరు తగ్గక పోవడంతో ప్రజల కంట నీరే మిగిలిందని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. గురువారం గుడివాడ, నందివాడ, పెదపారు పూడి మండలాలలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన తేమశాతం ఎక్కువగా ఉన్నప్పటికి కూడా కొనుగోలు చేయాలన్నారు. అలాగే ఈ భారీ వర్షాలకి తేమ శాతంతో పాటు మొలకెత్తిన ధాన్యం కూడా ఉందన్నారు. ఆ మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం నిర్ణయించినటువంటి మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. అలాగే మినుములు, పెసల విత్తనాలు 90 శాతం సబ్సిడీపైన రైతులకు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు శొంఠి ఉమామహేశ్వరరావు, నాగినేని వెంకట కృష్ణారావు, రైతులు బుర్రల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని వరద ముంపు ప్రాంత వరి రైతులను ఆదుకోవాలని సిపిఎం ఉంగుటూరు మండల పార్టీ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం మండల పార్టీ నాయకత్వాన ముంపుకు గురైన పంట పొలాలను సందర్శించార.ు ఈ సందర్భంగా రైతులను కలువగా వారు ఆవేదనను సిపిఎం బృందం ముందు ఈ విధంగా వెళ్లబోసుకున్నారు. ఒక ఎకరాకు 25 నుండి 30 వేల వరకు పెట్టుబడి పెట్టామని, దానికి తోడు కోతకు 7500 మినప విత్తనాలు 2500 ఖర్చు చేస్తే ఇప్పుడు మరల 25 వేల రూపాయల వరకు పెట్టుబడి పెడితేనే కొద్ది మేర పంటైన చేతికి రావడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆపంటనైనా ప్రభుత్వం పూర్తిస్థాయి బాధ్యత వహించి ఏ రకమైన నిబంధనలు లేకుండా కొనుగోలు చేస్తే కోత ఖర్చులు మేరకు రావడానికి అవకాశం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు తెల్లాకుల వెంకట రామ్మోహన్రావు, సలీం, నున్న సాంబ శివరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ వల్ల వరి రైతులు కోట్ల రూపాయలు నష్ట పోయారని ,వారిని ఉదారంగా ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.రంగారావు, జిల్లా నాయకులు బి.వి.శ్రీనివాసరావు, శ్రీహరి లు గుడివాడ నియోజక వర్గ శాసన సభ్యులు కొడాలి శ్రీవేంకటేశ్వరరావు(నాని) వడ్లమన్నాడు పర్యటనకు వచ్చిన సందర్భంగా రైతు,కౌలు రైతుల సంతకలతో కూడిన వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ తడిసి ,రంగు మారిన ధాన్యాన్ని కూడా యధావిధిగా గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని, పొలాల్లో వంగి నాని పాడైపోయిన వాటిని ఏన్యూమరేషన్ చేసి ఏకరకు 40వేలు నష్టపరిహారం, కౌలు రైతులకు 50 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే నాని, ముఖ్యమంత్రి దష్టికి తీసుకు వెళ్లి,సమస్య పరిష్కరానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంగం గ్రామ కార్యదర్శి మాదాసు సుబ్బయ్య, అధ్యక్షులు, బొప్పా సుబ్రమణ్యం, సభ్యులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి-కంకిపాడు : తుపాను ప్రభావంతో రంగు మారిన, మొలక వచ్చినా పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కంకిపాడు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి టి. నరేష్ కోరారు. రైతులను ఆదుకోవాలని కోరుతూ గురువారం మండల డిప్యూటీ తాసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరాకు కనీసం ఒక 30 వేల రూపాయలు రైతుకు నష్టపరిహారంగా చెల్లించాలని, ఎలాంటి నిబంధనలులేకుండా పంటను కొనుగోలు చేయాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పార్టీ మండల కమిటీ సభ్యులు వి మరియదాస్, జై. రవి, వి. జాన్ మోజేష్, సిపిఎం నాయకులు వై.జోజి, వి వెంకటేశ్వరరావు. వి.ఉమా, ఎ భాస్కరరావు. యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : తుఫాను కారణంగా నష్టపోయిన ఉయ్యూరు మండలం లోని కౌలు రైతులు మరియు చిన్న సన్నకారు రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు అన్నే సుబ్బారావు అన్నారు. కాటూరు కలువ పాముల ముదునూరు జాబర్లపూడి బోల్లపాడు గండి గుంట తదితర గ్రామాలలో వరి పొలాల్లో పనలు నీటిలో తేలియాడుతున్నాయని సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిలో భాగంగా డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో గురువారం పలు డిమాండ్లతో కూడిన వినత పత్రాన్ని ఏవో కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బి రాజేష్ ఇస్మాయిల్ గాంధీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గూడూరు : షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం కౌలు రైతు సంఘం,రైతు సంఘం ప్రతినిధుల బందం గూడూరు మండలంలోని గూడూరు, తుమ్మలపాలెం, కోకా నారా యణపాలెం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నీట మునిగిన వరి పొలాలను, తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ డ్రెయిన్లు పూడిపోవడం వలన నీరు పారక నీట మునిగిన వరి పంట దెబ్బతింటుందని తక్షనమే ప్రభుత్వం పూడిక తీత పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం అన్యుమరేషన్ చేసి రైతులకు రూ. 40 వేలు, కౌలు రైతులకు రూ.50 వేలు నష్ట పరిహారం అందించాలని కోరారు. అలాగే మినుము, పెసలు, మొక్కజొన్న విత్తనాలు ఉచితంగా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సిహెచ్ శ్రీహరి, కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దాసరి ఉమా సాయిరాం, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కంచర్లపల్లి వేణుగోపాలరావు, రైతులు పోతిన రామకష్ణ, శివిరి శెట్టి సాయి, బత్తిన జ్వాల , బాలిశెట్టి శ్రీకాంత్, చందు వెంకటేశ్వరరావు మొదలగు రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడివాడరూరల్: తుఫానుకు పంట నష్టపో యిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం గుడివాడ కార్యదర్శి ఆర్‌సీపీ రెడ్డి డిమాండు చేశారు. గురువారం ఆయన మల్లాపాలెం, మోటూరులలో దెబ్బ తిన్న పంట పొలాలను పరిశీలించారు. రైతులు పడు తున్న అవస్థలు గమనించి వారితో మాట్లాడి సీపీఎం తరపున రైతుల పక్షాన పోరాటం చేస్తామని హామి ఇచ్చారు. డ్రయినేజి వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పొలాల్లో నీరు పారక ఇంకా వర్షపు నీరు పొలాలోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రయినేజి వ్యవస్థ సక్రమంగా ఉంటే ఈ వర్షానికి రైతులు కొద్దిగ మాత్రమే నష్టపోయేవారన్నారు. యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని డిమాండు చేశారు. మినుము రైతులు పూర్తిగా నష్టపోయారని వారికి సబ్సీడీ పై మినుము విత్తనాలు ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -మొవ్వ : మిచౌంగ్ తుఫాన్ నేప థ్యంలో ముంపుకు గురై నీటిలో నానుతున్న వరిపంట రక్షణ చర్యల్లో భాగంగా అధికార యంత్రాంగం తక్షణమే ముంపు నివారణా చర్యలు చేపట్టాలని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు డిమాండ్ చేశారు.మొవ్వ మండలం వేములమడ, కోసూరు గ్రామాలలో ముంపు బారిన పడిన వరి పొలాలను, గుర్రపుడెక్క, చెత్తాచెదారాలతో నిండివున్న మురుగు కాల్వలను పరిశీలించిన ఆయన స్థానిక బాధిత రైతుల సాధకబాధకాలను ఆలకించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధైర్యంగా ఉండాలని, మీకు తోడుగా సిపిఎం పార్టీ అండగా ఉం టుందని భరోసా ఇచ్చారు. పొలాలలో నీరు బయటకు వెళ్ళే విధంగా అధికార యంత్రాంగం తక్షణమే మురుగు కాల్వలు లో ఉన్న గుర్రపుడెక్క, ఇతర వ్యర్థాలను తొలగిం చాలన్నారు. యుద్ధప్రాతిపధికన ముంపు నివారణా చర్యలు చేపట్టకుంటే బాధిత రైతులకు నష్టం అధిక మయ్యే అవకాశం ఉందన్నారు. ముంపు తొలగింపు చర్యలు చేపట్టడంతో పాటు ప్రభుత్వం చెప్పిన విధంగా ఎనభై శాతం సబ్సిడీపై అపరాల విత్తనాలను రైతులకు అందించాలని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డే వెంకటేశ్వరరావు ,వడ్డే రామారావు, బొల్లా సుబ్రహ్మణ్యం, సూర్యప్రకా శరావు, మురాల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో కొడాలి నానికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

గుడివాడరూరల్‌లో ధాన్యం పరిశీలిస్తున్న ఆర్‌సిపి రెడ్డి


ఉయ్యూరులో...

గూడూరులో...

మొవ్వలో...

కంకిపాడులో...

కేక్ కట్ చేస్తున్న నాయకులు

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రిగా గురువారం ప్రమాణస్వీకారం చేయడంతో అవనిగడ్డలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిఠాయిలు పంచారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అందె శ్రీరామ్ మూర్తి ఆధ్వర్యంలో రాజీవ్ సెంటర్లో రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీని కీర్తిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ గౌస్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల నష్టం నమోదు

ప్రజాశక్తి-మోపిదేవి : తుపాను నేపథ్యంలో అవనిగడ్డ నియోజక వర్గం మొత్తం వందలాది ఎకరాల్లో రైతుల నష్టపోయినట్లు తమ దష్టికి వచ్చిందని అవనిగడ్డ ఉద్యానవన శాఖ అధికారి ఎన్ రమేష్ పేర్కొన్నారు. అవనిగడ్డ మోపిదేవి నాగాయలంక మూడు మండలాల్లో సుమారుగా 637 ఎకరంలలో అరటి కూరగాయల జామా బొప్పాయి పసుపు మిర్చి ఇతర ఉద్యాన పంటలు నష్టపోయినట్లు గుర్తించినట్లు చెప్పారు. సుమారుగా 508 మంది రైతులు ఉద్యాన పంటలను నష్టపోయినట్లు ప్రాథమిక అంచనా వేశామన్నారు. రైతు ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంకు పాస్బుక్ జిరాక్స్ పట్టాదారు పాసుబుక్ జిరాక్స్ దెబ్బతిన్న పంట ఫోటో అందిస్తే రైతులకు త్వరగా న్యాయం చేస్తామన్నారు.

12,263 ఎకరాల్లో వరి మునక : ఎఒ

ప్రజాశక్తి-గన్నవరం : తుఫాన్ వల్ల గన్నవరం మండలంలో పంటల నష్టం అపారంగా జరిగింది. మూడు రోజులపాటు ఏకధాటిగా కురిసిన వర్షాలకు వరి నేల వాలిపోయింది. నీటిలో మునిగిపోయి మొలకెత్తే పరిస్థితి వచ్చింది.ఇదిలా ఉండగా గురువారం వ్యవసాయ అధికారులు పంట నష్టాలపై ప్రాథమిక అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. బుద్ధవరం, దాబాజీగూడెం, తెంపల్లి, ముస్తాబాద, పురుషోత్తపట్నం తదితర గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది వెళ్లి వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. వరి చేల నుండి నీటిని బయటకు మళ్ళించాలని రైతులకు సూచించారు. ఆ తర్వాత అంట మొలకెత్తకుండా ఉండేందుకు వివిధ రకాల మందులను, ఉప్పునీరు పిచికారీ చేయాలని సూచించారు. దీనిపై ఏవో లక్ష్మీ తేజశ్రీ మాట్లాడుతూ మండలంలో వరి 12,263 ఎకరాలు, పత్తి 545 ఎకరాలు, వేరుశనగ 405 ఎకరాల్లో దెబ్బతిన్నట్టుగా ప్రాథమిక అంచనాలు వేసినట్లు తెలిపారు.

గుర్రపు డెక్కతో పారని నీరు

ప్రజాశక్తి-చల్లపల్లి : చిల్లలవాగులో గుర్రపుడెక్క పెద్ద ఎత్తున పేరుకు పోవటం, మురుగు కాలువ నిర్వహణా లోపంతో సమ స్యలు ఏర్పడ్డాయి. చిల్లలవాగు పూడిక తీత పనులు పూర్తిస్థాయిలో చేపట్టకపోవటం, గుఱ్ఱపుడెక్క తొలగింపు చేయకపోవడంతో తుఫాన్ సమయంలో ముంపు సమస్యలు ఏర్పడుతున్నాయి. తుఫాను ప్రభావిత వర్షాలతో చల్లపల్లి గ్రామంలో కాలనీలు, పల్లపు రహదారులపై నీరు నిలిచిపోయింది. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నీటి మళ్లింపు చర్యలు చేపట్టి మురుగు కాలువలోకి వెళ్లేలా ఔట్ లెట్ లు శుభ్రం చేసినా నీరు ముందుకు కదలని పరిస్థితి ఏర్పడింది. చిల్లలవాగు నిండుకుని ఉండటం, మురుగు కాలువ ఎగదట్టి ఉండటంతో నీరు ముందుకు కదలటం లేదు. చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, కార్యదర్శి పీవీ.మాధవేంద్రరావు, శానిటరీ ఇన్స్ పెక్టర్ సుధాకర్ లు గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించి వర్షపు నీటిని మళ్లించేలా డ్రైనేజీలు క్లియర్ చేయిస్తున్నారు. అయినప్పటికీ చిల్లలవాగు సమస్య కారణంగా వర్షపు నీరు పూర్తిస్థాయిలో ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది. చిల్లలవాగును పరిశీలించిన సర్పంచ్, ఈఓలు డ్రైనేజీ ఏఈకి సమాచారం అందించారు. డ్రైనేజీ శాఖ అధికారులు తక్షణం స్పందించి గుఱ్ఱపుడెక్క తొలగింపు, పూడిక తీత పనులు చేపట్టి నీటి పారుదల పూర్తిస్థాయిలో జరిగేలా చూడాల్సిన బాధ్యత ఉంది.

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

'కనకదుర్గా వైభవం-ఉపాసనా విధానం' గ్రంథావిష్కరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం వారు ప్రచురించిన శ్రీ కనకదుర్గా వైభవం - ఉపాసనా విధానం పరిశోధనాత్మక గ్రంథాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. గురువారం దుర్గగుడిలో వివిద రకాల అభివృద్ధి పనుల శంకుస్థాపనకు సిఎం జగన్ హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, హోం శాఖ మంత్రి వనిత, శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాస్‌రావు మల్లాది విష్ణ, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దేవాదాయ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కారికాల వళవెన్, దేవాదాయ కమిషనర్ సత్యనారాయణ, శ్రీ కనకదుర్గ దేవస్థానం చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి కేయస్ రామరావు, గ్రంధ రచయిత ఎస్.ఎల్. సీతారామాంజనేయ శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రచయిత సీతారామాంజనేయ శర్మకు ప్రశంసా పత్రం బహుకరించారు.

టిఎన్‌టియుసి, వాణిజ్య విభాగాల్లో నియామకాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గం టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులుగా సయ్యద్ నూరుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా చిల్లా వెంకటేశ్వర్ రెడ్డి, అధికార ప్రతినిధిగా కంప రాజేష్ రెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శిగా షేక్ అహ్మద్ నియమితులయ్యారు. అలాగే పశ్చిమ నియోజకవర్గం వాణిజ్యవిభాగం ప్రధాన కార్యదర్శిగా కోవెలకర్ మహేష్, అధికార ప్రతినిధిగా కపిలవాయి హరినాథ్, కార్యనిర్వహణ కార్యదర్శిగా దాసరి దేవేంద్ర సాయి నియమితులయ్యారు. గురువారం వీరికి నియామకపు పత్రాలను టిడిపి నాయకులు ఎంఎస్.బేగ్, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి అందచేశారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీ అనుబంధ విభాగాల్లో పదవులు పొందిన నాయకులు మాట్లాడుతూ తమను గుర్తించి తమకు ఈ పదవి అప్పచెప్పిన పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్, ఎం.ఎస్.బేగ్, రాజు సోలంకిలకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ లు యేదుపాటి రామయ్య, షేక్ హబీబ్, బెవర సాయి సుధాకర్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బూర కనకారావు, రాష్ట్ర ఎస్సీ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్, డివిజన్ అధ్యక్షులు ఆళ్ళ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

రుచికరమైన వంటకాలకు 'లిషియాష్'

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: పండుగలు, సెలవులు ఉల్లాసంగా గడిపేందుకుగాను లిషియాష్ మీట్ సంస్థ ప్రత్యేకంగా ఆఫర్లు అందిస్తుందని నగరంలోని లిషియాష్ సంస్థ డీలర్ ఎస్.కె. కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా మాంసాహారం ఇష్టపడే వారికోసం లిషియాస్‌లో ఆర్డర్లపై ప్రత్యేక వంటకాలను అందించనున్నట్లు తెలిపారు. వినియోగదారులు వారు కోరుకునే విధంగా ఇష్టమైన వంటకాలను లిషియాస్ ద్వారా పొందవచ్చని తెలిపారు. అలాగే పండుగలు, ఫంక్షన్లు, ఇతర కార్యాక్రమాలకు కూడా ముందస్తు ఆర్డర్ ప్రకారం అందించనున్నట్లు తెలిపారు. నగరంలోని గురునానగర్ నగర్‌లోని లిషియాస్‌తో పాటు అన్ని చోట్ల ప్రత్యేక ఆఫర్లను అందించనున్నట్లు తెలిపారు.

స్పోర్ట్స్ కిట్లు సిద్ధం

ప్రజాశక్తి-గన్నవరం: ఈ నెల 15 వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంభందించి గన్నవరం మండలం లో అన్ని గ్రామాలలో పంపిణికి స్పోర్ట్స్ కిట్లు మండల కార్యాలయం కు గురువారం చేరుకున్నాయి. మండల పరిషత్ అధికారి సత్యకుమార్, గన్నవరం నియోజకవర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు, రాజేష్, బాజీ అందుకున్నారు. త్వరలో అన్ని గ్రామాలకు స్పోర్ట్స్ కిట్ లు పంపిణి చేస్తామని సత్యకుమార్ తెలిపారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-భవానీపురం: భవానీపురం హెచ్.బీ కాలనీలో గల షారోన్ చర్చ్‌లో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చి ఫాదర్ మువ్వా పరిశుద్ధ బాబు ఆధ్వర్యంలో క్రిస్మస్ సెలబ్రేషన్-క్రీస్తుతో ఆరాధన ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని కేక్ కట్ చేశారు. రానున్న క్రిస్మస్ పండుగ సందర్భంగా ఉత్సవాలు నిర్వహించుకోవటం శుభపరిణామమన్నారు. అందరూ కలిసిమెలిసి క్రిస్మస్ ఉత్సవాలు నిర్వహించుకోవటం అభినందనీయమన్నారు. మరో అతిథి డాక్టర్ జాన్ డేవిడ్ (ఆర్థోపెడిక్) క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ జేమ్స్ రాజనాల, ఎన్. వెంకటరావు, జె. యేసుదాసు, పి. ప్రసన్న కుమార్, కె. కృపాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రకారుడు జగన్మోహనరావుకు అవార్డులు

ప్రజాశక్తి-భవానీపురం

పశ్చిమ నియోజకవర్గం భవానీపురంకు చెందిన ప్రముఖ సామాజిక చిత్రకారుడు, గిరిజన గీతశిల్పి బొండా జగన్మోహనరావుకు మరో రెండు ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయి. హైదరాబాద్‌కు చెందిన సూర్యచంద్ర సంస్థవారు బొండాకు భారత్ ఐకాన్ అవార్డు 2023ను అందచేశారు. అలాగే కోల్‌కత్తాకు చెందిన ప్రముఖ సంస్థ తమ శ్యాం శిరోపా టాప్ 20 అవార్డు 2023ను బొండాకు అందచేసింది. పోస్టు ద్వారా అ రెండు అవార్డులను ఆయన అందుకున్నారు. గిరిజనుల జీవితాలపై వందలాది పెయింటింగ్‌లు వేసిన బొండా జగన్మోహనరావు ఇప్పటికే వందకు పైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు. ఈ క్రమంలో భాగంగా శౌర్యభారతి అవార్డ్స్, స్వదేష్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, బ్రేవో ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియన్ ఎడ్యు కేషన్ అవార్డు, మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇలా ఎన్నో అవార్డులు బొండా జగన్మోహనరావు సాధించారు. సామాజిక ఇతివృత్తాలను నిశితంగా గమనిస్తూ ఆయన గీచిన అనేక చిత్రాలు జాతీయ,అంతర్జాతీయ పోటీల్లో అనేక అవార్డులను గెలుచుకోవడం విశేషం. సామాజిక దృక్పథంతో, గిరిజనుల పట్ల విశాల అవగాహనతో 1000కు పైగా చిత్రాలు బొండా చిత్రించారు. ఈ సందర్భంగా బొండా జగన్మోహనరావు మాట్లాడుతు చిత్రకారులు సామాజిక అవగాహన కలిగివుండాలని అన్నారు. తమ చిత్రాలను వాణిజ్యపరంగానే కాకుండా ప్రజలకు ఉపయోగపడేలా గీయాలని ఆయన సూచించారు. కాగా బొండా జగన్మోహనరావు భారత్ ఐకాన్, శ్యాం శిరోపా అవార్డులు గెలుపొందడం పట్ల పలువురు చిత్రకారులు, ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్

పశ్చిమ నియోజకవర్గంలోని 44, 47, 55 డివిజన్లలో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు చేకూర్చిన లబ్దిని వివరించే బోర్డును ఆవిష్కరించి సచివాలయం పరిదిలో ఏర్పాటు చేసిన జండా దిమ్మను ఆవిష్కరించారు. అనంతరం లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గరారావు, 47వ డివిజన్ కార్పొరేటర్ గోదావరి గంగ, 55వ డివిజన్ కార్పొరేటర్ శిరంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ గౌస్ మొహిద్దిన్, ఇంచార్జ యశోధర్ పాల్గొన్నారు.

డీలర్లకు నియామక పత్రాలు

ప్రజాశక్తి-నందిగామ

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో రేషన్ డీలర్ల నియామక పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ గురువారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్సి మ్నొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గ పరిధిలో ఖాళీగా ఉన్న 17 రేషన్ షాపులకు రేషన్ డీలర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు దిమ్మెలను మార్చరూ..!

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక వన్‌టౌన్‌లోని సామారంగం చౌక్ సెంటర్లో రోడ్డుకు అడ్డంగా ఉన్న మురుగు కాలువపై వాహనాల రాకపోకలకు అనువుగా వేసిన సిమెంటు దిమ్మెలు పగిలిపోవడంతో చెక్క ట్రాలీ బండి వాహన కార్మికులు నానా ఇక్కట్లకు గురవుతున్నారు. చెక్క బండిపై లోడుతో వెళ్తున్న కార్మికులు పగిలిపోయిన కల్వర్ట్ రాళ్ళల్లో బండి చక్రాలు ఇరుక్కుపోయి గాయాల పాలవుతున్నామని వాపోతున్నారు. రోడ్డుపై వేసిన సిమెంట్ దిమ్మెల మధ్య మధ్య ఖాళీలు ఏర్పడడంతో ద్విచక్ర వాహనాల టైర్లు వాటిల్లో ఇరుక్కుపోయి ప్రయాణికులు పడిపోవడం తరచూ జరుగుతోందని అంటున్నారు. నిత్యం ఎంతో రద్దీగా ఉండే సామారంగంచౌక్ సెంటర్‌లో కల్వర్టుపై వేసిన సిమెంటు దిమ్మెలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారినా అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున ఇక్కడ ఉన్న కల్వర్టుపై ఉన్న సిమెంట్ రాళ్లను వెంటనే మార్చి ప్రయాణాలకు అనువుగా ఉండేలా కొత్త సిమెంట్ దిమ్మెలను అమర్చాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

ఓటర్ల జాబితాలో తప్పలను సరి చేయాలి : వెలంపల్లి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న డూప్లికేట్ ఓట్లను తొలగించాలని కోరుతూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావుకు ఎన్టీఆర్ జిల్లా వైసిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు గురువారం ఆధారాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. వెలంపల్లి వెంట 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి కూడా వున్నారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ తెలంగాణలో ఓటు వేసిన వారిని తిరిగి ఆంధ్రప్రదేశ్‌లో ఓటు వేయకుండా చూడాలని కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు పారదర్శంగా జరగాలనేది సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని అన్నారు. ముఖ్యంగా డబల్ ఎంట్రీలను తొలగించాలని కోరారు.

దుర్గగుడి అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితం : బేగ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: శిలాఫలకానికే పరిమితమైన ముఖ్యమంత్రి జగన్ ఆ దిశగా గుర్తింపు పొందారని తెలుగుదేశం నాయకులు ఎంఎస్. బేగ్ ధ్వజమెత్తారు. గురువారం పశ్చిమ టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దుర్గగుడిలో రూ. 216 కోట్లతో అభివద్ధి పనులు చేపడతామని హడావుడి చేస్తున్న జగన్మోహన్ రెడ్డి గతంలో రూ. 70 కోట్లతో దుర్గగుడిలో కేశఖండన శాల, అన్నదాన భవనం, ప్రసాదం పోటు, టోల్ ప్లాజా, కళ్యాణ మండపం నిర్మిస్తామని శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారేకానీ ఇప్పటికి ఒక పని కూడా చేయలేదని విమర్శించారు. దుర్గగుడిలో ఈ నెలలో అభివద్ధి పనులకు ఏమి చెయ్యకపోగా జనవరి 3 నుంచి ఏడు వరకు భవానీ దీక్షలో విరమణ వేడుకలు మొదలవుతాయని, దానికి డిసెంబర్ 15 నుంచి ఏర్పాట్లు జరుగుతాయని, జనవరి 10 వరకు యాత్రికులు తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు. తర్వాత ఒకటి రెండు నెలల పాటు టెండర్లకే సమయం పడుతుందని, ఈ లోపు ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందన్నారు. కేవలం శంకుస్థాపనలతోనే సీఎం జగన్ కాలం వెళ్లదీస్తున్నారేగానీ దుర్గగుడి అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని బేగ్ తీవ్రంగా విమర్శించారు. దుర్గగుడి భవిష్యత్తు అవసరాలు ఉద్యోగుల సంక్షేమం కోసం దశాబ్దాలకు దాచిన ఫిక్సడ్ డిపాజిట్లు రూ. 150 కోట్లు వివిధ బ్యాంకుల్లో ఉన్నాయని, వాటిని ఖాళీ చేయడానికి వెలంపల్లి ప్రణాళికలు వేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకష్ణ, క్లస్టర్ ఇన్చార్జిలు యేదుపాటి రామయ్య, 43వ డివిజన్ అధ్యక్షులు దూది బ్రహ్మయ్య యాదవ్, బెవర సాయి సుధాకర్, బూర కనకారావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్ బేగ్

రోడ్డు అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్

పశ్చిమ నియోజకవర్గంలోని ఎర్ర కట్ట డౌన్ నుండి వించిపేట వెళ్ళే దారిలోని రోడ్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ శీరంశెట్టి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నాడు కష్టం... నేడు నష్టం..

● ఇది రైతుల దీనస్థితి

నాడు... నీరు లేక ఎండి నెర్రలిచ్చిన వరిపొలాలు

నేడు..తుఫాను వల్ల నీటిలో మునిగిన వరి పైరు

ప్రజాశక్తి-గన్నవరం : ఈ ఏడాది గన్నవరం మండలంలో వరి సాగు చేసిన రైతులు ఆరంభం నుంచి అనేక ఇబ్బందులు, కష్టాలు, ఎదుర్కొంటూనే ఉన్నారు. గత నెలలో వరి పాలు పోసుకునే కరుణంలో నీరు లేకపోవడంతో నేలంతా బీటలు వారింది. వరిని కాపాడుకునేందుకు రైతులు భగీరథ ప్రయత్నాలు చేశారు. ఎక్కడో దూరంగా ఉన్న చెరువులోని నీటిని ఆయిల్ ఇంజన్లు ట్యూబుల ద్వారా కిలోమీటర్లు తరలించి చేలకుపెట్టారు. ఎకరానికి 5,000 నుంచి పదివేల రూపాయల ఖర్చు పెట్టామని రైతు ప్రసాద్ తెలిపారు. ఏదో విధంగా కష్టాలు పడి పంటను దక్కించుకోవాలని తపన బడిన రైతు చేసిన కషి వల్ల పంట బాగా పండింది. ఇంకో పది రోజుల్లో కోసి ధాన్యాన్ని ఇంటికి తీసుకువెళ్దామని అనుకున్న తరుణంలో తుఫాను వచ్చి పడింది. మూడు రోజులపాటు కురిసిన భారీ వర్షాలతో వరి చేలల్లో పైరంతా నేల వాలిపోయింది. కోసి ఉన్న పనులు నీట మునిగాయి. పంట చేతికి వస్తుందనుకున్న రైతుల ఆశలు అడి ఆశలు అయ్యాయి. ఎకరానికి 25 వేల రూపాయలు పెట్టుబడి పెడితే చివరకు 10000 కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని రైతులు కంటతడి పెడుతున్నారు. తుఫాను తమను నిండా ముంచేసింది ఆవేదన చెందుతున్నారు. పుట్టెడు నష్టాలు మిగిల్చాయని కుంగిపోతున్నారు. మండలంలో 25 వేల ఎకరాల్లో వరి, 2000 ఎకరాల్లో పత్తి, 500 ఎకరాల్లో మొక్కజొన్న, 470 ఎకరాల్లో వేరుశనగ, 500 ఎకరాల్లో కూరగాయల సాగు జరిగింది. తుఫాను వల్ల ఈ పంటలన్నింటికీ నష్టం జరిగింది. కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతులు చెబుతున్నారు. అయితే వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాథమిక అంచనాలు తయారు చేసి పంపించారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లి పొలాలన్నింటినీ పరిశీలించి నష్టాలను నమోదు చేసి రైతులకు పరిహారం వచ్చేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అంటున్నారు.

పరిహారం ఇచ్చి ఆదుకోవాలి

రామినేని రవిబాబు, కౌలు రైతు, సావరగూడెం

ఈ ఏడాది 10 ఎకరాల్లో కౌలు వ్యవసాయం చేశా. 2 లక్షల పదివేల రూపాయల పెట్టుబడి అయింది. గత నెలలో నీటి ఎద్దడిని అధిగమించడానికి 50వేల రూపాయలు ఆయిల్ ఇంజన్లకు ఖర్చు పెట్టాల్సి వచ్చింది. ఇలా కొల పంట రక్షించుకుంటే, చేతికి వచ్చే సమయంలో తుఫాను వచ్చి ముంచేసింది. ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటేనే అప్పుల నుంచి బయటపడతా.

అప్పుల ఊబిలో కూరుకుపోయాం

అర్జా పాండురంగరావు, రైతు, సావరగూడెం

ఐదు ఎకరాల్లో వరి సాగు చేశా. లక్షన్నర వరకు ఖర్చు పెట్టా. పంట బాగా పండింది. మరో రెండు రోజుల్లో కోసి కుప్పలు వేద్దామని అనుకున్నాం. కానీ తుఫాను వచ్చి పడటం తో మా ఆశలు అడియాశ లయ్యాయి. ఈ పరిస్థితుల్లో ఏం చేయాలో అర్థం కావటం లేదు. ప్రభుత్వం ఎకరానికి 20,000 ఇస్తే అప్పుల నుంచి బయటపడతాం. లేకుంటే అప్పుల ఊబిలో కూరుకుపోతాం.

పసుమర్తి శ్యామనాగేశ్వరరావు, రైతు, సావరగూడెం

మూడు ఎకరాల్లో వరి సాగు చేశాం. 75 వేల రూపాయల పెట్టుబడి అయింది. పంటంతా లయ్యింది. తడిసి రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏ మేరకు ఉంటుందో చూడాలి. నష్టపరిహారం కింద ఎకరానికి 20000 చొప్పున 60000 రూపాయలు ఇవ్వాలి. తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలకు ఆదేశాలు ఇవ్వాలి.

కొడాలి నాని కి వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంఘ నాయకులు

బిసి భవనం ఏర్పాటుకు కృషి చేయాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణంలో బీసీ భవనం కోసం స్థలం కేటాయించాలని నియోజకవర్గం బీసీ సంఘం అధ్య క్షులు దారం నరసింహారావు ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని)ని కలిసి వినతి పత్రాన్ని గురువారం ఆయన స్వగహంలో అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులపల్లి మల్లేశ్వరరావుతో దారం నరసింహారావు మాట్లాడుతూ గతంలో బీసీ భవనం నిమిత్తం 2000 గజాల స్థలం ప్రభుత్వం ద్వారా శాంక్షన్ చేయించామని ఎమ్మెల్యే నానిని కోరడం జరిగిందన్నారు. ఇప్పుడు పట్టణంలో రిజర్వ్ స్థలాన్ని కేటాయించాలని కోరడంతో ఎమ్మెల్యే నాని మున్సిపల్ కమిషనర్ మురళీకష్ణతో సంప్రదించి వెంటనే స్థలం ఏర్పాటుకు కషి చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు నైనవరపు శేషు, సబ్బాని రంగారావు, మహిళా ఉపాధ్యక్షురాలు తానా రాధా, బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు గులిపల్లి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు దొండపాటి వెంకటకష్ణారావు, రూరల్ కన్వీనర్ బోయిన సోమశేఖర్, కల్వకుంట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదులో జాగ్రత్త వహించాలి

ప్రజాశక్తి -మొవ్వ : కొత్త ఓటు నమోదు మరొక రెండు రోజులు మాత్రమే ఉందని, నమోదులో ఏ విధమైన వివాదాలకు తావివ్వకుండా పోలింగ్ కేంద్ర అధికారులు జాగ్రత్తలు వహించాలని మండల తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ సూచించారు. మొవ్వమండల తాసిల్దార్ కార్యాలయంలో గురువారం రాత్రి వరకు నిర్వహించిన రెండు గంటల పాటు నిర్వహించిన 54 కేంద్రాల బిఎల్వోల సమావేశంలో పలు సూచనలు ఇచ్చారు. ఓటర్ల లిస్టులో డబల్ ఎంట్రీలు ఉన్నా, ఓటరుపేర్లలో తేడాలు వచ్చిన తగిన ఆధారాలతో పరిశీ లించి సరిచేయాలని ఆదేశించారు. సూపర్వైజర్స్ గానున్న డిటి సిహెచ్ గోపాల రావు, ఆర్ఐ విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

జాతీయ స్కేటింగ్, హాకీ పోటీలకు కెకెఆర్ గౌతమ్ విద్యార్థులు

ప్రజాశక్తి-గుడివాడ : ఇటీవల విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయి క్యాంపులో జరిగిన పోటీలలో గుడివాడ డాక్టర్ కేకేఆర్ గౌతం విద్యార్థులు జాతీయస్థాయి రోలర్ హాకీ (క్యాడెట్ టీం) బాలుర విభాగంలో జి శ్రీమంత్, ఎస్ఎన్ అభిలాష్, ఎన్ ఎల్ సాత్విక్ లు సబ్ జూనియర్ బాలికల విభాగంలో ఈ నిఖిల, ఎం ఖ్యాతి అభిజ్ఞలు ఏపీ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్స్ సత్యారాం, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రిణాలు తెలిపారు. గురువారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో మాట్లాడుతూ డిసెంబర్ 10 నుండి 22 వరకు చండీగర్లో జరిగే 61వ జాతీయస్థాయి స్కేటింగ్ ఛాంపియన్షిప్లో శ్రీమంత్, అభిలాష్, సాత్విక్ లు రాష్ట్రస్థాయిలో ఈ నిఖిల, ఎం. ఖ్యాతి అభిజ్ఞలు పాల్గొనడం జరుగుతుందన్నారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక ఎంపిక అవడం అభినంద నీయమన్నారు. కోచ్ పి ఎన్ వి ఎస్ అయ్యప్పను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న జాస్తి శ్రీధర్ బాబు

జాస్తి శ్రీధర్‌బాబు ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని కేసరపల్లి గ్రామ పంచాయతీ ఒకటవ వార్డు సభ్యులుగా జాస్తి శ్రీధర్ బాబు ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగిన పాలకవర్గ సమావేశంలో జాస్తి శ్రీధర్ బాబుతో పంచాయతీ కార్యదర్శి మౌనిక ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం గ్రామ సర్పంచ్ చేబ్రోలు లక్ష్మి మౌనిక, వైస్ ఎంపిపి కాలగడ్డ శివనాగరాజకుమారి, ఉప సర్పంచ్ గడ్డం అంకమ్మ, వార్డు సభ్యులు శ్రీధర్ బాబుకు పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. న్యాయ స్థానం ఆదేశాలు మేరకు గత నెల 3వ తేదీన ఒకటవ వార్డుకు నిర్వహించిన రీకౌంటింగ్ లో జాస్తి శ్రీధర్ బాబు ఏడు ఓట్లు అధిక్యతతో విజయం సాధించారు. ఈ మేరకు పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ బాబు మాట్లాడుతూ...గతంలో ఎన్నికల కౌంటింగులో జరిగిన అవకవకలపై న్యాయ పరంగా పోరాడి విజయం సాధించినట్లు తెలిపారు. గ్రామాభివద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మాజీ ఏఎంసి ఛైర్మన్ పొట్లూరి బసవరావు, శ్రీధర్ బాబు సతీమణి శిల్ప, ఎంపిటిసి-1 సభ్యురాలు మరీదు లక్ష్మిదుర్గ, ఎంపిటిసి-3 సభ్యులు శొంఠి కిషోర్, సీనియర్ నాయకులు రాజులపాటి శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు జాస్తి సత్యనారాయణ, రాజులపాటి సోమయ్య, మరీదు రాంబాబు, జంపన బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : తీవ్రమైన ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొనలేక ఇటీవల ఆత్మహత్య చేసుకుని మరణించిన సీనియర్ జర్నలిస్టు చల్లపల్లికి చెందిన కళ్లేపల్లి చంద్ర కుటుంబ సభ్యులకు చల్లపల్లి మండల జనసేన పార్టీ స్థానిక ప్రెస్ క్లబ్ కు గురువారం రూ.8,200లు ఆర్థిక సాయం అందచేశారు. చల్లపల్లి మండల జనసేన పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు చోడగం విమల్ కష్ణ, టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు.

పాడి రైతుల ఆకాంక్షల ఫలం 'ప్రాజెక్ట్ కామధేను'

● కృష్ణామిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు

ప్రాజెక్ట్ కామదేనును ప్రారంభిస్తున్న దృశ్యం



బోనస్ అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : అత్యాధునిక సాంకేతికతతో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లక్షలాది కృష్ణా మిల్క్ యూనియన్ పాడిరైతుల అంకాక్షల ఫలం ప్రాజెక్ట్ కామధేను అని ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. వీరవల్లిలో 188కోట్ల వ్యయంతో నిర్మించిన విజయ పాలఫాక్టరీ (ప్రాజెక్ట్ కామధేను) శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నా రాయణ రామానుజ జీయర్ స్వామి దివ్య కరకమలముల మీదుగా గురువారం ప్రారంభించారు. తక్కువ ఖర్చుతో నాణ్యతా ప్రమాణాలతో కూడిన పాల ఉత్పత్తులను తయారు చేసేందుకు అవసరమైన సాంకేతికత మిషన రీని జీయర్స్వామికి ఛైర్మన్ వివరిస్తూ ఆవరణ మొత్తం చూపించారు. కృషామిల్క్ యూనియన్ 4 సంవత్సరాల తపన 2సంవత్సరాల నిర్విరామకషితో లక్షలాది పాడిరైతు కుటుంబాల కలసాకా రమైందని, దీనికి సహకరించిన పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞ తలని ఛైర్మన్ చలసాని అన్నారు. ప్రతిరోజు 6 లక్షల లీటర్లు పాలు ప్రాసెసింగ్ చేయడంతో పాటు అవసరమైతే 8లక్షల లీటర్ల పాలను కూడా ప్రాసెసింగ్ చేసే విధంగా పరమితి పెంచేందుకు వీలుగా ప్రాజెక్టు నిర్మించడం జరిగిందని ఎండీ కొల్లి ఈశ్వర్బాబు వివరించారు. విజయవాడలో 59 సంవత్స రాలుగా సేవలందిస్తున్న పాల ఫ్యాక్టరీలో నిర్వహణ వ్యయం పెరుగుతున్నదని, అందుకే తక్కువ నిర్వహణ వ్యయంతో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో కూడిన పాల ఉత్పత్తులను ప్రజలకు అందించాలనే లక్ష్యంతోనే ఈ ప్రాజెక్ట్ కామదేను నిర్మించడం జరిగిందన్నారు. అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో పాలఉత్పత్తుల మార్కెట్ను విస్తరిస్తూ 1500కోట్ల టర్నోవర్ లక్ష్యాన్ని అందుకునే విధంగా వచ్చిన లాభాలను పాడిరైతులకు అందించే విధంగా కార్యాచరణ రూపొందించుముందుకు సాగామన్నారు. ఒక చుక్కపాలు కూడా వృధా కాకుండా అత్యాధునిక సాంకేతికతో గంటకు 10 వేల లీటర్ల పెరుగు, తదితర పాల ఉత్పత్తులను తయారు చేస్తూ ప్రస్తుత కాంపటేటివ్ మార్కెట్లో మనదైన ముద్ర వేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. లక్షాయాభైవేల మంది పాడిరైతులు చేసుస్తన్న అవిరామ కషి చేసే వారికి సేవలందించే విధంగా మండవ జానకిరామయ్య గారి అడుగు జాడల్లో కృష్ణామిల్క్ యూనియన్లో పనిచేయడమనేది పూర్వజన్మసుకతంగా భావిస్తున్నానని ఛైర్మన్ అన్నారు. చలసాని ఆంజనేయులు తల్లి నాగమణి ఇచ్చిన సంస్కారంతోనే రైతు సోదరలందరి హదయాల్లో గోసేవ చెయ్యాలి అనే ఉత్సాహాన్ని, చెయ్యడం వల్ల లాభాలు వస్తాయనే విశ్వాసాన్ని కలిగించగలు గుతున్నారని శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయ రామానుజ జీయర్స్వామి అన్నారు. తదనంతరం పాడిరైతులకు అందించే బోనస్ చెక్కును ఆయన విడుదల చేశారు. చినజియ్యర్ స్వామి వారికి చలసాని సన్మానించారు. ఫ్యాక్టరీ అవరణలో చినజియ్యార్ స్వామి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి రైతులు, అభిమానులు కష్ణామిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ దినకర్

నేడు, రేపు కొత్త ఓటర్లను నమోదు చేయండి

విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ కమిషనర్, సెంట్రల్ నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం తన ఛాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా నుండి తొలగించిన, మార్పుచేసిన, డబుల్ లేదా డెత్ ఓటర్ల జాబితాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో స్వీకరించిన ఫారం నెం.6, ఫారం-7, ఫారం-8 లపై నివేదికను రాజకీయ పార్టీలకు అందజేయాలన్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఉదయం, సాయంత్రం కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్లు/విల్లాలు/గ్రూప్ హౌస్‌లలో ప్రత్యేక బందాలతో డోర్ టు డోర్ సర్వే నిర్వహించి, ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను అనుసరించి, కొత్త ఓటర్లను నమోదు చయాలని ఆదేశించారు. ఈసమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు వై.సుందర్‌పాల్ (వైసిపి), ఎం సాంబశివరావు (టిడిపి), ఎం.వినోద్ కుమార్ (బిఎస్‌పి), సిటీ ప్లానర్ జీవి జీఎస్‌వి ప్రసాద్, జెడ్ సి-2 మల్యాద్రి, సెంట్రల్, నార్త్ తహశీల్దార్లు వెన్నెల శ్రీను, ఎం.మాధురి, ఎస్ఇ (ప్రాజెక్ట్స్) కె.రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

ఠాగూర్ గ్రంథాలయానికి ఫ్యాన్లు బహూకరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎంజి రోడ్ గవర్నర్ పేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో కొత్తగా నిర్మిస్తున్న అదనపు వసతి భవనానికి (హాలు) సరస్వతి సామ్రాజ్యం అధ్యక్షులు అయ్యంకి మురళీకష్ణ రూ.30 వేల విలువైన 16 సీలింగ్ ఫ్యాన్లను బహూకరించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ జమలపూర్ణమ్మకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కే.రమాదేవి పాల్గొన్నారు.

జమలపూర్ణమ్మ, రమాదేవి

తుపాను బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

వీరాంజనేయులు మాట్లాడుతూ తుపాను కారణంగా జిల్లాలో పంటలు దెబ్బతిన అనేక మంది రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పరోక్షంగా వ్యవసాయ కార్మికులూ నష్టపోయినట్లు తెలిపారు. పంటలు పూర్తిగా నీట మునిగి పోయాయని, మామిడి పూత దశలో రాలిపోయిందని పేర్కొన్నారు. దీంతో అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులు మరింత అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి పంటల నష్టపరిహారాన్ని పూర్తిగా అంచనా వేయాలని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. మిర్చి పంటకు ఎకరాకు లక్ష రూపాయలు, వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు ఎకరాకు రూ.50 వేలు, మామిడికి ఎకరాకు రూ.30 వేలు, కాయగూరలకు ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ రుణాలను పూర్తిగా రద్దు చేయాలని, ఈక్రాప్‌తో సంబంధంలేకుండా తుపాను బాధిత రైతలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోట కళ్యాణ్ మాట్లాడుతూ తుపాను కారణంగా పనులు కోల్పోయిన వ్యవసాయ కార్మికులకు ఇల్లు గడవని పరిస్థితులు ఏర్పడినందున ప్రభుత్వం వారికి ఆర్థిక సహాయం చేయాలని, కూలి బంధు పథకాన్ని అమలు చేయాలని, ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరారు. నివాస ప్రాంతాల్లో రోడ్లు, ఇళ్ళు పాడయ్యాయని, ముంపు ప్రాంతంలో ప్రభుత్వం నిర్మించిన జగనన్న కాలనీలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు తాళ్లూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- కలెక్టర్ ఎస్.డిల్లీరావు
- 'ఠాగూర్'లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజలకు విజ్ఞానాన్ని పంచి, వారి సర్వతోముఖాభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. దీనిలో భాగంగా గ్రంథాలయాల అభివద్ధికి చర్యలు తీసుకుంటోందన్నారు. గవర్నరుపేటలోని ఠాగూర్ స్మారక జిల్లా గ్రంథాలయంలో అదనపు హాల్, స్టేజ్, సైకిల్ షెడ్లను గురువారం కలెక్టర్ డిల్లీరావు....గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ తిప్పరమల్లి జమలపూర్ణమ్మ తదితరులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జీవన వికాసానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయన్నారు.

ప్రారంభోత్సవం చేస్తున్న కలెక్టర్ డిల్లీరావు, చిత్రంలో జమలపూర్ణమ్మ, రమాదేవి తదితరులు

జిల్లాలో గ్రంథాలయాల అభివద్ధికి ప్రత్యేక ప్రణాళికతో కషిచేస్తున్నట్లు తెలిపారు. పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఠాగూర్ స్మారక జిల్లా గ్రంథాలయంలో రూ.55 లక్షల డిఎంఎఫ్ నిధులతో

కలెక్టర్ ప్రారంభించిన హాలు

అదనపు హాల్, స్టేజ్, సైకిల్ షెడ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మున్ముందు కూడా అవసరం మేరకు అభివద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇటీవలే 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నామని, ఆధునిక దేవాలయాలైన గ్రంథాలయాల అభివద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి నగేష్, గ్రంథపాలకులు కె.రమాదేవి, జి.ఉమారాణి, వై.ధనలక్ష్మి, సిబ్బంది కె.రాంబాబు, జె.శంకర్, ఇజియస్ వి.కుమార్, పి.వి.వి.ఫణిబాబు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ దళాల పతాక నిధికి విరాళాలివ్వండి

కలెక్టర్ డిల్లీ రావు పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ : దేశ రక్షణకు ప్రాణాలను అర్పించిన సైనిక కుటుంబాలను ఆదుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. సాయుధ దళాల పతాక నిధికి విరివిగా విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకుని గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సాయుధ దళాల పతాక నిధికి విరాళం అందించి జిల్లా సైనిక సంక్షేమ అధికారి నుండి పతాకాన్ని అందుకున్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవానికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ భారత సైనికులు మొక్కవోని దీక్షతో చూపుతున్న దేశభక్తి, సాహసం, త్యాగాల పట్ల దేశం గర్విస్తోందన్నారు. పాకిస్తాన్, చైనాలతో జరిగిన యుద్ధం, కార్గిల్ పోరాటం, ముంబై తాజ్ హోటల్‌పై దాడి వంటి సంఘటనలతోపాటు ప్రకతి వైపరీత్యాలు సంభవించినప్పుడు భారత జవానుల ధైర్యసహసాలు, తెగువ చూసి జాతి యావత్తు గర్విస్తోందన్నారు. ఆయా సమయాల్లో ఎంతో మంది జవానులు వీరమరణం పొందారన్నారు. మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామంటే అందుకు కారణం మన సైనికులేనని పేర్కొన్నారు. దేశ రక్షణలో పాటుపాడుతున్న ప్రతి సైనికునికి మనం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. జిల్లా సైనిక

పోస్టర్ ఆవిష్కరణలో కలెక్టర్ డిల్లీరావు, చిత్రంలో జిల్లా సైనిక సంక్షేమ అధికార సర్జన్ లెఫ్టినెంట్ కమాండర్ కె.కళ్యాణ వీణ; విరాళం అందిస్తున్న కలెక్టర్ (కింద)

సంక్షేమ అధికార సర్జన్ లెఫ్టినెంట్ కమాండర్ కె.కళ్యాణ వీణ మాట్లాడుతూ యుద్ధ సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు, వికలాంగులైన వారి సంరక్షణకు సమాజంలో ప్రతి ఒక్కరూ ఇతోధిక సహాయం అందిస్తే గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు అండగా ఉన్నట్లవుతుందన్నారు. పతాక నిధికి అందించే విరాళాలకు 1961 ద్వారా ఆదాయ పన్ను రాయితీ లభిస్తుందని, స్వచ్ఛందంగా విరాళాలు అందించే వారు జిల్లా సైనిక సంక్షేమ అధికారి, ఎన్టీఆర్ జిల్లా అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఖాతా 62067742138 ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్బిఐఎన్ 0020899 ద్వారా నేరుగా పంపవచ్చని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సైనికులు, సైనిక సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, నలంద కళాశాల విద్యార్థినీ విధ్యార్థులు పాల్గొన్నారు.

సృజనాత్మకతలో 'సింధూరం'

ఎన్నో బహుమతులు, ప్రశంసలు ఆమె సొంతం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ అయ్యప్ప నగర్ గణేష్ వీధిలో నివసిస్తున్న మేడా సింధూశ్రీ తన ప్రతిభతో అధ్భుత కళాఖండాలను రూపొందిస్తోంది. వివిధ స్థాయి పోటీలు, ప్రదర్శనల్లో పాల్గొంటూ బహుమతులతోపాటు పలువురు ప్రశంసలను పొందుతోంది. ఆమె తల్లి మేడా రజని క్వీన్ ఆఫ్ క్రాఫ్ట్స్‌గా పేరుగాంచిన ప్రముఖ క్రియేటివ్ క్రాఫ్ట్స్ టీచర్. బాల్యం నుంచి తల్లి చేస్తున్న ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వర్క్స్ చూసి ఇన్స్పిరేషన్ పొందింది. ఆమె తండ్రి మేడా సతీష్ ప్రోత్సాహంతో పెయింటింగ్‌లు వేయటం, పనికిరాని పేపర్లతో క్విల్లింగ్ వర్క్స్ చేయటం, తల్లిదండ్రుల సలహాలతో క్రియేటివ్ క్రాఫ్ట్ వర్క్స్ చేయటం ద్వారా తన ప్రతిభను చాటుతోంది. చదువుకుంటూనే ఈ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నేర్చుకోవడం తన రెగ్యులర్ స్టడీస్‌కి బాగా ఉపయోగపడుతోంది, సైన్స్ బొమ్మలు వేయటానికి, రికార్డులు, ప్రాజెక్టు వర్కులు చేయటానికి ఈ క్రియేటివ్ స్కిల్స్ చాలా దోహదం చేస్తున్నాయని సింధూశ్రీ ఆనందం వ్యక్తం చేస్తోంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువులు స్ఫూర్తి శ్రీనివాస్, ఎస్.పి.మల్లిక్ సలహాలతో వివిధ రకాల ఆర్ట్, క్రాఫ్ట్, ఫోటోగ్రఫీ కాంటెస్ట్‌లు, ఎగ్జిబిషన్లలో పాల్గొని ప్రశంసా పత్రాలను, బహుమతులను పొంది తనతోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విభాగం వారు నిర్వహించిన లోయర్ గ్రేడ్ పరీక్షల్లో ఫస్ట్ డివిజన్లో ఉత్తీర్ణత సాధించింది. తన కాళ్లపై తాను స్వయంగా నిలబడాలనే ఉద్దేశంతో సింధూ ఆర్ట్స్ పేరుతో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఆర్డర్లు తీసుకుని..ఖాళీ సమయాల్లో చేసుకుంటూ తన కళాశాల ఫీజులను తానే కట్టుకుంటూ పలువురికి ఆదర్శంగా

బహుమతి అందుకుంటున్న మేడా సింధూశ్రీ (పాతచిత్రం)

నిలుస్తోంది. స్ఫూర్తి క్రియేటివ్, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కతిక వేదిక ప్రోత్సాహంతో ప్రపంచ మహిళా దినోత్సవం, ఉగాది వేడుకలు, ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం, దసరా సాంస్కతికోత్సవాలు, ఆర్ట్ ప్యారడైజ్ వంటి ఆర్ట్ ఈవెంట్లలో పాల్గొని ప్రసంసా పత్రాలను, బహుమతులను పొందింది. ఆర్ట్ అండ్ క్రియేటివ్ క్రాఫ్ట్ వర్క్‌లతోపాటు మండాల ఆర్ట్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, గ్లాస్ పెయింటింగ్, పెన్సిల్ పోట్రేట్, స్టిల్ లైఫ్ పెయింటింగ్, కొలాజ్ ఆర్ట్, ల్యాండ్ స్కేప్ ఆర్ట్, రియలస్టిక్ పెయింటింగులు వేయడమంటే తనకు చాలా ఇష్టమని, తన మనసుకు, మెదడుకు చక్కటి ఉపశమనంగా ఉంటుందని, దాని వల్ల యాక్టివ్‌గా ఉంటూ బాగా చదువుకోగలుగుతున్నానని ఆమె చెబుతోంది. భవిష్యత్తులో వైద్యురాలిగా స్థిర పడి ఉత్తమ చిత్రకారిణిగా పేరు గడించాలనే కత నిశ్చయంతో ఇప్పటి నుంచే ప్రణాళికలను సిద్ధం చేసుకుంటోంది. ఆ విధంగా అడుగులు ముందుకు వేస్తున్న ఈ యువ చిత్రకారిణి మేడా సింధూశ్రీ ప్రస్థానం స్ఫూర్తి దాయకం.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

భరోతు చింతామణి భర్త రాములు గారికి సంబంధించిన డాక్యుమెంట్ నెం.3139/2007 డాక్యుమెంట్స్ ఒరిజినల్ 7 పేజిలు బ్యాంక్ పని నిమిత్తం చీమలపాడు నుండి కంభంపాడు వస్తుండగా మార్గమధ్యంలో ఎక్కడో పడిపోయినవి. దొరికిన వారు ఈ నెంబరు కు 9866802751 తెలియజేయగలరు.

పేరు మార్పు

నేను పిచ్చిబాబు గోల్కొండ, తండ్రి గోల్కొండ అల్లా బాషా, నివాసం.డోర్ నెం.10-9-15, కంచనపల్లి వారి వీధి, మల్లికార్జునపేట, వన్‌టౌన్, విజయవాడ-01.
నా యొక్క పూర్వపు పేరు పిచ్చిబాబు గోల్కొండ (OLD NAME) **PICHIBABU GOLKONDA**. ఇప్పుడు క్రొత్తగా నా పేరును **బుచ్చిబాబు గోల్కొండ తండ్రి గోల్కొండ అల్లాబాషా (NEW NAME BUCHI BABU GOLKONDA, S/o. GOLKONDA ALLA BASHA)**గా మార్పు చేయడం జరిగినది. 10వ తరగతి మార్కుల సర్టిఫికెట్ లో సవరణ కొరకు (Correction in 10th Marks List DUE To PARENTAL MISTAKE)

ఇంటర్మీడియట్ మార్క్స్ మెమో పోయినది

గన్నవరం మండలం, కేసరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ హేమ దుర్గా జ్యుయల్ కౌంటీ, A Block 601 flat, లో ఉంటున్న జి.ఎల్.ఎస్.ఎన్ ప్రసాద్, S/o రాధా సుబ్బారావు, అను నా యొక్క **ఇంటర్మీడియట్ మార్క్స్ మెమో ఒరిజినల్ సర్టిఫికెట్ నెం.52826, H.T. No.492223**, గల, అదే విధంగా సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు 1-12-2023 తేదీన పోయినవి. కేసరపల్లి నుండి గన్నవరం బైక్ మీద వస్తుండగా మార్గం మధ్యలో జారిపోయినది. అది ఎవరికైనా దొరికిన ఎడల ఈ కింది ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వగలరు.

ఇట్లు,
జిఎల్ఎస్ఎన్ ప్రసాద్, కేసరపల్లి,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.
సెల్ నెం.6305252212.

IN THE COURT OF THE
AP.CO OPERATIVE TRIBUNAL
AT VIJAYAWADA
M.P. 14 of 2023 in S.R.No.33/2023
Between:
Devireddy Malleswari ...Petitioner
And
(R-2) The Assistant Registrar/Arbitrator, A.P.Co-Operative Housing Societies Federation Limited, H.No.14-J/1A, Chandramoulipuram, Near Branch Factory Benz Circle, Vijayawada, Krishna District.
...Respondent:-2

పై నంబరు గల పిటీషన్‌లో పిటీషనరు మీపై పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు శ్రీ కోర్టు వారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు పేపర్ పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున మీరు ది.27-12-2023వ తేదీన ఉ॥ 10-30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనగలరు. లేనిచో పై నంబరు గల పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియచేయడమైనది.
వాయిదా తేది ది.27-12-2023
M.PARAMESWARA RAO B.Com.,L.L.B.,
Advocate,
D.No.31-15-11, Katurivari Street,
Machavaram Down, Vijayawada-520004,
Cell:9390606066

బాధిత రైతులను ఆదుకుంటాం : ఎంఎల్ఎలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల సంభవించిన తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు హామీ ఇచ్చారు. గురువారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతును ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రాణ పోష నష్టం లేకుండా తుఫానుని సమర్థవంతంగా ఎదుర్కొన్నామని చెప్పారు. ఇరిగేషన్ రెవెన్యూ పోలీస్ వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో చేపట్టిన చర్యల వల్ల ఇది సాధ్యమైంది అన్నారు. తుఫాను వల్ల కొన్ని ప్రాంతాల్లో పంటలు నేలకూలి పంటలు పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, పనుల మీద ఉన్న పంట నీట మునిగిందని ప్రస్తుతం అధికారులు అంచనాలు రూపొందిస్తున్నారన్నారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ మానవ తప్పిదం వల్లనే రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. డెల్టా ఆధునీకరణ నిధుల ద్వారా బుద్ధ ప్రసాద్ అవుట్ ఫాల్స్ స్లూయిస్ లు నిర్మించి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. ఏపీ రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు మాట్లాడుతూ తుఫాను నేపథ్యంలో నూర్పిడి చేసిన ధాన్యమును నిబంధనలు సడలించి కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. తేమ శాతం ఎక్కువగా ఉన్న కుంటున్నామని, ఆఫ్ లైన్ లోను రైతులు ఇష్టమైన మిల్లులకు దాన్యం అమ్మేలా వెసులుబాటు కల్పించామని చెప్పారు. ధాన్యం అమ్మకాల విషయంలో రైతులు ఎక్కడ ఇబ్బందులు పడకుండా ఎమ్మెల్యే రమేష్ బాబు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ సమావేశంలో దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు

రైతులను ఆదుకుంటామం : ఎంఎల్ఎ కొడాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : తుఫాన్ కారణంగా వరి పంట దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకునేందుకు తడిచిన, మొలకెత్తిన, రంగుమారిన, నూకైనా ఎలాంటి దాన్యానైనా ప్రభుత్వం ద్వారా ఎంఎస్‌పి ధరకే సేకరిస్తామని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) హామీ ఇచ్చారు. మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో నీట మునిగిన వరి పొలాలను గురువారం ఆయన పరిశీలించారు. నష్టపోయిన రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నష్టపోయిన రైతాంగానికి నూరు శాతం సహాయ సహకారాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. పండించిన ధాన్యాన్ని ఎలా ఉన్నాగాని సేకరిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే అపరాల పంట కోసం ప్రభుత్వం 80 శాతం సబ్సిడీపై శనివారం నుండి ఆర్ బి కే కేంద్రాల ద్వారా అందిస్తామని తెలిపారు. ఎంపీపీ కొడాలి సురేష్, కష్ణాజిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పడమటి సుజాత, వైయస్సార్ పార్టీ నాయకులు పాలేటి చంటి, గోర్ల శ్రీను పాల్గొన్నారు.

అవనిగడ్డలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ రమేష్‌బాబు

వడ్లమన్నాడులో పంటలు పరిశీలిస్తున్న కొడాలి నాని

పెదపారుపూడిలో...

పొదుపు ఖాతా ఉపయోగాలపై అవగాహన

ప్రజాశక్తి-పెదపారుపూడి : ప్రతిఒక్కరు కూడా పొదుపు ఖాతాలను ఓపెన్ చేయాలని పిఎసిఎస్ అధ్యక్షుడు వల్లవరపు దాసు అన్నారు గురువారం పాములపాడు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వారి ఆధ్వర్యంలో గౌరవ చైర్మన్ మరియు సీఈఓ ఆదేశానుసారంగా నాబార్డ్ వారి సౌజన్యంతో జరుగుతున్న డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో గ్రామీణ మరియు పట్టణ ప్రజలకు సహకార కేంద్ర బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాలపై దాసు మాట్లాడారు. ప్రతి ఒక్కరు కూడా పొదుపు ఖాతా తెరవాలని పొదుపు ఖాతా కలిగి ఉండడం వలన అనేక లాభాలు పొందవచ్చన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ఏటీఎం రూపే, డెబిట్ కార్డ్ వాడకం వల్ల కలిగే లాభాలు తదితర అంశాలపై కళాజాత బందం ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాస పోయిన అచ్చయ్య, సెక్రటరీ పొంగులేటి కుమారి, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గన్నవరం : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వారి ఆధ్వర్యంలో చైర్మన్, సీఈఓ ఆదేశానుసారంగా నాబార్డ్ సౌజన్యంతో జరుగుతున్న డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం గురువారం బీబీ గూడెం, గొల్లనపల్లి, చిక్కవరం గ్రామాల్లో జరిగాయి. పిఎసిఎస్ అధ్యక్షులు బోయపాటి మురళీకష్ణ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రజలకు సహకార కేంద్ర బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాలు మరియు ప్రతి ఒక్కరు కూడా పొదుపు ఖాతా తెరవాలని తెలిపారు. ఏటీఎం రూపే మరియు డెబిట్ కార్డ్ వాడకం వల్ల కలిగే లాభాలు తదితర అంశాలపై కళాజాత బందం ద్వారా ఈరోజు ప్రచార కార్యక్రమం నిర్వహించింది.

ధాన్యం సేకరణకు వాహనాల కొరత రానీయొద్దు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ధాన్యం సేకరణకు వాహనాల కొరత ఎట్టి పరిస్థితుల్లో రాకూడదని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో కలసి సంబంధిత అధికారులు, వాహనాల యజమానులతో సమావేశం నిర్వహించి ధాన్యం సేకరణ వాహనాల సరఫరా పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణ కోసం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వివిధ కాంట్రాక్టర్ల ద్వారా జిపిఎస్ పరికరాలు అమర్చిన 1137 వాహనాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. అందులో జిపిఎస్ పరికరాలు పొందిన 566 వాహనాల వివరాలు అందుబాటులో ఉన్నాయని మిగిలిన 571 వాహనాల వివరాలను వెంటనే అందజేయాలని కలెక్టర్ సూచించారు. కొన్నిచోట్ల వాహనాల కొరత ఉన్నట్లు తన దష్టికి వచ్చిందన్నారు. ఇకపై అవసరాన్ని బట్టి వాహనాలను సమకూర్చాలని ఊరికే పని లేకున్నా వధాగా ఉంచుకోకుండా పర్యవేక్షించాలన్నారు.రైతు భరోసా కేంద్రాల వద్ద నుంచే రైతులకు నేరుగా వాహనాలు కేటాయించి మిల్లర్ల దగ్గరికి ధాన్యాన్ని చేరవేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు.వాహనాలను సంబంధిత తహసిల్దారుల నియంత్రణలో ఉంచుకొని అవసరాన్ని బట్టి వినియోగించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఉయ్యూరు ఆర్డిఓ డి రాజు, డీఎస్ఓ పార్వతి, ఆర్టీవో పురంధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆహార పొట్లాలు అందిస్తున్న దృశ్యం

ముంపు బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : మిచౌంగ్ తుఫాను కారణంగా ముంపుగురైన ప్రజలకు, రైతులకు టీడీపీ అండగా నిలుస్తుందని మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు అన్నారు. బాపులపాడు మండలం రామన్న గూడెం గ్రామంలో టీడీపీ గ్రామకమిటీ ఆధ్వర్యంలో గురువారం ముంపు బాధితులకు జనసేన మండల అధ్యక్షుడు వడ్డి శివనాగేశ్వరరావుతో కలిసి ఆయన ఆహార పొట్లాల పంపిణి చేసారు.టీడీపీ గన్నవరం ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు స్వంత నిధులతో ఏర్పాటు చేసిన ఆహారపొట్లాలను 300మందికి అందజేశారు.తుఫాన్ ధాటికి నష్టపోయిన రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని, ఇళ్లు నష్టపోయిన వారికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి పానకాలు, మహేష్, ఇస్రాయేలు, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పరిశీలన

ప్రజాశక్తి మోపిదేవి : వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే దిశగా ఆలోచిస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల మురుగు డ్రైనేజీని రమేష్ బాబు గురువారం పరిశీలించారు. వెంకటాపురం ప్రధాన కూడలి నుంచి టేకుపల్లి వెళ్లే రోడ్డులో మంగళివాని సింకులో కలిసే మురుగు డ్రైనేజీ పొంగి వరి పొలాలలోకి రావడాన్ని రమేష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మోకాలి లోతు పైగా డ్రైనేజీలో దిగి, తానే స్వయంగా వరి పొలాలలోకి వెళ్లి వరి పంట పరిస్థితిని చూశారు. డ్రైనేజీ డి.ఈ పులిగడ్డ వెంకటేశ్వరరావుకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన డి.ఈ ఘటనా స్థలానికి చేరుకుని మురుగు డ్రైన్ లో నీరు వెళ్లే విధంగా సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్, నాగాయతిప్ప సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు, వెంకటాపురం సర్పంచ్ తుమ్మా సోములమ్మ, ఉపసర్పంచ్ కొక్కిలిగడ్డ వరుణ్ పాల్గొన్నారు.

తుపాను బాధితులకు సాయం

ప్రజాశక్తి-బంటుమిల్లి : తుపాను ప్రభావంతో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న బాధితులకు రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ సాయాన్ని గురువారం అందజేశారు. కత్తివెన్ను మండలంలో 44 కుటుంబాలకు 72 వేల రూపాయలు, బంటుమిల్లి మండలంలో 59 కుటుంబాలకు రు.1,33, 500 ఆర్థిక సాయం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తుఫాను ప్రభావిత మండలాలు కత్తివెన్ను, బంటుమిల్లి ప్రాంతాల్లో మిచౌంగ్ తుఫానుకు భారీ వర్షాల వల్ల ఇళ్లలో నీళ్లు చేరి ఇబ్బందులు పడుతున్న పరిస్థితులలో ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులను సహాయ పునరావాస కేంద్రాలకు తీసుకువచ్చి మంచి భోజనం, తాగునీరు, వసతి కల్పించిందన్నారు. ఈ కార్యక్రమాల్లో కత్తివెన్ను జడ్పిటిసి మైలా రత్నకుమారి, ఎంపీపీ కునసాని గరుడ ప్రసాద్, బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చినబాబు, జడ్పిటిసి మలిశెట్టి వెంకటరత్నం పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీలో వివక్ష తగదు

ప్రజాశక్తి-కోడూరు : తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలను చేయూత అందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకుల పంపిణీ విషయంలో అధికారులు వివక్షత చూపిస్తు న్నారని రామకృష్ణాపురం గ్రామవాసులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై కోడూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తాసిల్దార్‌తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కు రామకష్ణ పురం గ్రామ వాసులు స్థానిక టిడిపి నేతలతో కలిపి వినతి పత్రం అందించారు. రామకష్ణాపురం పంచాయతీ పరిధిలో ఉన్న ఐదు గ్రామాలలో నాలుగు గ్రామాలకు అందించి రామకష్ణాపురం గ్రామానికి మాత్రం నిత్యవసర సరుకులు ఎందుకు అందించలేదన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, పార్టీ నేతలు దేవన బోయిన వెంకటేశ్వరరావు, అద్దంకి పాండురంగారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

58వ డివిజన్‌లో విష్ణు పర్యటన

ప్రజాశక్తి-విజయవాడ : సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58 వ డివిజన్ 258వ వార్డు సచివాలయ పరిధి షాదీఖానాలో జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో గురువారం డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఘన నివాళులర్పించి.. పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. వైఎస్ జగన్మో హన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నాలుగున్నరేళ్లలో పేదలకు అనేక పథకాలు అమలు చేశారన్నారు. ఏసీపీ మోహన్ బాబు, నాయకులు అఫ్రోజ్, రఫీ, మేడేపల్లి ఝాన్సీ, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గహ సారథులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించడంలేదంటూ ఆందోళన

ప్రజాశక్తి-మోపిదేవి : దళిత సామాజిక వర్గానికి చెందిన ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అనే వివక్షతోనే పదేపదే ప్రోటోకాల్ పాటించకుండా అవమానాలకు గురి చేస్తున్నారా... అంటూ అధికారుల తీరుపై దళిత సంఘాలు, సర్పంచుల సంఘం, తెలుగుదేశం పార్టీ శ్రేణులు గురువారం ఆగ్రహం వ్యక్తం చేశారు. మోపిదేవి మండలంలోని కే కొత్తపాలెం గ్రామ సర్పంచ్ కోకిలగడ్డ మాధవికి తాసిల్దార్ సమక్షంలోనే రెవెన్యూ ఉద్యోగులు తుఫాను నష్టపరిహార నగదు పంపిణీలో ప్రోటోకాల్ పాటించకుండా వైసిపి కార్యకర్త చేత నగదు పంపిణీ ప్రారంభించి తీవ్రంగా అవమానించడంపై తాసిల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. బాధ్యులైన ఉద్యోగులపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన విరమించేది లేదంటూ నేలపై బైఠాయించి నినాదాలతో హెూరెత్తించారు. దీంతో తహసీల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రోటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యం వహించిన ఆర్ ఐ, విఆర్వోలకు షోకాజ్ నోటీసులు అందించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాప్రతినిధులు, మోపిదేవి మండలం టిడిపి పార్టీ నాయకులు నడకుదుటి జనార్దన్‌రావు పాల్గొన్నారు.

పరీక్ష రాయించని హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ మండలం స్థానిక హెూలీ క్రాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సమరం అన్నారు. గురువారం 8, 9, 10 తరగతుల విద్యార్థులు స్కూల్ ఫీజు చెల్లించలేదని ఎగ్జామ్ కి పంపించకుండా గుమ్మం బయట కూర్చోమని చెప్పడం దారుణమన్నారు. వారి తల్లిదండ్రులు హెచ్‌ఎం ని కలవడానికి వెళితే మూడు గంటలు సేపు తన గది ముందు వెయిట్ చేయించారన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు హెచ్ ఎంతో మాట్లాడుతుంటే పొంతన లేని సమా ధానం చెప్పారన్నారు. 8, 9, 10 తరగతులకు 7:30 వరకు స్టడీ అవర్ పెట్టుకోవటానికి పర్మిషన్ ఎవరిచ్చారు అని అడిగితే మాకు ఎంఈఓ పర్మిషన్ ఇచ్చారు అందుకే పెట్టుకుంటున్నామని సమాధానం ఇచ్చారన్నారు. దీనిపై వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి ఆ స్కూల్ పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మండల కార్యదర్శి సమీర్, సలీం, సాయిరాం, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



గృహ రుణ గ్రహీతలకు 'రిన్ రక్షా'

విజయవాడ: ఎస్‌బిఐ ఆర్‌ఎసిపిడి-1 వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రిన్ రక్షా పథకం వివరాలను గురువారం తెలియజేశారు. ఇంటి రుణం తీసుకున్న హసీనా బేగం చనిపోవడంతో ఆమె రిన్ రక్షా పథకంలో చేరి ఉండటం వల్ల చెల్లించాల్సిన మొత్తం రుణం రూ.47 లక్షలు రద్దు చేశారు. అందుకు సంబంధించిన చెక్కును ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ ఓం నారాయణ శర్మ అందజేశారు. ఈ సందర్భంగా డిజిఎం మనీష్ కుమార్‌సింగ్ మాట్లాడుతూ గృహ నిర్మాణ రుణం పొందే ప్రతి రుణగ్రహీత రిన్ రక్షా ద్వారా రక్షణ పొందవచ్చన్నారు. ఒకవేళ రుణం తీసుకున్న వ్యక్తి మరణిస్తే రిన్ రక్షా క్లెయిమ్ ద్వారా అతను చెల్లించాల్సిన మిగతా రుణ మొత్తం రద్దు చేయబడుతుందన్నారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి

ప్రజాశక్తి-కంచికచర్ల: విజయవాడలోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజనీరింగ్ టెక్నాలజీ (సిఐపిఈటి), భారత్ ప్రభుత్వం వారు ఓబీసీ, ఈ డబ్ల్యూ ఎస్ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి కార్యక్రమాన్ని అందిస్తున్నట్లు జాయింట్ డైరెక్టర్ అండ్ హెడ్ డాక్టర్ సిహెచ్.శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థిక అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో పదో తరగతి ఉత్తీర్ణత కలిగి, 18 నుండి 35 సంవత్సరాలు వయసు గల నిరుద్యోగ యువతకు పాలిమర్స్ టెక్నాలజీలో మిషన్ ఆపరేటర్ అసిస్టెంట్ - ప్లాస్టిక్ ప్రాసెసింగ్ కోర్సులలో మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన అభ్యర్థులకు సర్టిఫికెట్స్ తో పాటు హైదరాబాద్, బెంగళూరు, హొసూర్, అనంతపురం, చెన్నై ప్రాంతాలలో ప్రముఖ ప్లాస్టిక్స్, అనుబంధ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు డాక్టర్ శేఖర్ తెలిపారు. మరిన్ని వివరాలకు సిఐపిఇటి ప్రతినిధి సాకిరి రామకృష్ణ, 9398535697కు సంప్రదించాలన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తిరువూరు: మండలంలోని కాకర్లలో విద్యుద్ఘాతానికి గుర్రై కోట పుల్లయ్య (54) గురువారం మృతిచెందారు. తుపాను కారణంగా వీచిన గాలులకు పొలంలో విద్యుత్ మోటారు వైరు తెగి ఫెన్సింగ్‌ను తాకడంతో పుల్లయ్య మరణించాడు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

జగన్‌ను కలిసిన కరీముల్లా

ప్రజాశక్తి-నందిగామ: సిఎం జగన్‌ను విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో నందిగామ ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా కలిశారు. నందిగామ ఎమ్మెల్యే జగన్మోహన్ రావు నందిగామ ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరీముల్లాను పరిచయం చేశారు. ముఖ్యమంత్రిని కలవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా కరీముల్లా అన్నారు.

గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-గంపలగూడెం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీక్షిత్ భారత సంకల్పయాత్రలో భాగంగా మండలంలోని



రాజవరం గ్రామంలో గురువారం అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. మండల ప్రత్యేక అధికారి నాగరాజు ఆధ్వర్యంలో ఇంచార్జ్ గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి నిర్వహణలో సర్పంచ్ చెన్నుపాటి నరసింహారావు చేతుల మీదుగా ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు ప్రభుత్వ వైద్యుడు సురేష్, కార్యదర్శి పి చంద్రిక పాల్గొన్నారు.

ఆస్టర్ రమేష్ ఆసుపత్రిలో

అడ్వాన్స్ ఎపిలెప్సీ కేర్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: విజయవాడలోని ఆస్టర్ రమేష్ ఆసుపత్రిలో అడ్వాన్స్డ్ ఎపిలెప్సీ (ఫిట్స్) కేర్ సెంటర్‌ను ప్రారంభించినట్లు రమేష్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు తెలిపారు. రింగురోడ్డు వద్ద గల ఆస్టర్ రమేష్ ఆసుపత్రిలో గురువారం ఎపిలెప్సీ కేర్ సెంటర్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎపిలెప్సీ (ఫిట్స్) వ్యాధితో తెలుగు రాష్ట్రాల్లో సుమారు పది లక్షల మంది వ్యాధిగ్రస్తులు ఉన్నారన్నారు. ఇప్పటికీ ఈ వ్యాధి పట్ల ప్రజల్లో సరైన అవగాహన లేని కారణంగా అదొక మానసిక సమస్యగానో లేదా దెయ్యం పట్టిందనే అపోహలు ఉన్నాయన్నారు. వాస్తవం ఏమిటంటే మెదడులో ఉండే ఎలక్ట్రికల్ యాక్టివిటీలో హెచ్చుతగ్గులు, డెలివరీ సమయంలో ఆక్సిజన్, గ్లూకోజ్ స్థాయిలు తగ్గిపోవడం, మెదడులో కణుతులు, పక్షవాతం, జన్యుపరమైన, ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఎపిలెప్సీకి ప్రధాన కారణాలుగా ఉన్నాయని తెలిపారు. ఆస్టర్ రమేష్ హాస్పటల్ ఎపిలెప్సీ స్పెషలిస్టు డాక్టర్ హరిణి మాట్లాడుతూ ఈ వ్యాధి అప్పుడే పుట్టిన పిల్లలు మొదలుకుని పెద్దల వరకూ ఎటువంటి వారికైనా రావచ్చన్నారు. ఎపిలెప్సీ వ్యాధి నిర్ధారణ ప్రధానంగా ఈఈజీ అనే వైద్య పరికరంతో మెదడులో ఉండే ఎలక్ట్రికల్ యాక్టివిటీని గ్రాఫిక్ రికార్డు ద్వారా ఖచ్చితంగా నిర్ధారించవచ్చని అన్నారు. అంతేకాకుండా ఈ వ్యాధిలో ప్రతి ముగ్గురిలో ఇద్దరికి మందులు సరిపోతాయన్నారు. రమేష్ హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పావులూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారిగా ఆస్టర్ రమేష్ హాస్పటల్స్‌లో పూర్తిస్థాయి అడ్వాన్స్ ఎపిలెప్సీ కేర్ సెంటర్‌ను సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు, అధునాతన వైద్య పరికరాలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ గ్రూప్ ఆఫ్ హాస్పటల్ ఎపిలెప్సి స్పెషలిస్టు డాక్టర్ కేని రవీష్, ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ రవి గోపాల్ వర్మ, సీనియర్ న్యూరాలజిస్టులు డాక్టర్ కుమారవేలు, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ లక్ష్మీ అనూష, డాక్టర్ నిశ్చల్ రెడ్డి, డాక్టర్ ప్రశాంత్ బాబు, న్యూరో సర్జన్లు డాక్టర్ అరుణ్, డాక్టర్ ధీరజ్, బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ డాక్టర్ కార్తీక్ చౌదరి పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి కనపరచాలని, విద్యార్థి దశ నుండే ప్రశ్నించేతత్వం అలవాటు చేసుకోవాలని ఆస్ట్రేలియన్ సెంటర్ ఫర్ సస్టెయినబిలిటీ డెవలప్‌మెంట్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ప్రొఫెసర్ డాక్టర్ కార్తీక్ కన్నన్ అన్నారు. లబ్బీపేటలోని శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా 'స్థిరమైన శక్తి - పరిష్కారాలు' అనే అంశంపై గురువారం అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇంధన ఉత్పత్తి, ఉత్పత్తి సామర్థ్యం పెంచేందుకు దోహదపడే అంశాల గురించి వివరించారు. అలాగే విద్యార్థులు చిన్నటి నుండే పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకోవడంతో పాటు, పరిశోధనలు చేసి వివిధ ప్రదర్శనల ద్వారా ఇతరులకు తెలియచేయాలన్నారు. సిద్ధార్థ మహిళాశాల అంతర్జాతీయ స్థాయిలో సదస్సును ఏర్పాటుచేయడం అభినందనీయమని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల డైరెక్టర్ డాక్టర్ టి. విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు సబ్జెక్టుపై అవగాహనతో పాటు ఇతర అంశాలపై కూడా పట్టు సాధించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా జాతీయ, అంతర్జాతీయ స్థాయి సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.కల్పన, భౌతిక శాస్త్ర విభాగాధిపతి జి.మీనాక్షి, కె.శ్రీలక్ష్మి, ఎం.గీతా మాధురి కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

నేటి నుండి ఫ్యాషన్ రిఫ్రెష్ సేల్ ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఈ నెల 8 నుండి 13వ తేదీ వరకు అమెజాన్ ఫ్యాషన్ వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్‌ను ప్రారంభిస్తున్నట్లు సేల్స్ ఇన్‌ఛార్జి కె. ఎస్.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని అమెజాన్ ష్టోర్ నందు ఈసేల్ ప్రారంభమవుతుందని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో ఫ్యాషన్ బ్రాండ్స్ అయిన వాన్ హ్యూసెన్, వీరో మోడా, లెవీస్, ఆడిడాస్, ప్యూమా, ఫాసిల్, టైటాన్, అమెరికన్ టూరిస్టర్, మోకోబర, జెనీమ్, లాక్మే, లోరియల్, ఫారెస్ట్ ఎసెన్షియల్, ద బాడీ షాప్, ఇంకా ఎన్నో ఫ్యాషన్ అంతర్జాతీయ బ్రాండ్లు ఈసేల్ నందు పొందవచ్చని తెలిపారు. వీటిపై ప్రత్యేక ఆఫర్లు కూడా ఉన్నాయని తెలిపారు.

తుపాను ప్రాంతాల్లో 'టయోటా' సేవలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: తుపాను ప్రభావిత ప్రాంతాలలోని వినియోగదారులకు సేవలను అందించేందుకుగాను టయోటా కిర్లోస్కర్ మోటార్స్ ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి తగిన విధంగా సహకారం అందించనునట్లు సంస్థ ఇన్‌ఛార్జి కెఎంఎస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, ఒంగోలు, ప్రాంతాలలో తుఫాను కారణంగా ఇబ్బంది పడుతున్న వారికి తగిన విధం సహకారం అందించడానికి ప్రత్యేకంగా సిబ్బందిని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటితో పాటు హెల్ప్‌లైన్ నెంబర్లను సంస్థ డీలర్ల వద్ద ఉంచినట్లు తెలిపారు. ముఖ్యంగా వాహన నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేయడంతో పాటు , సమాచారం ఎప్పటికపుడు అందచేస్తున్నామని తెలిపారు. టొయోటా సుషో ఇన్సూరెన్స్ సంస్థ వరద పరిస్థితులలో వాహన నిర్వహణకు ఏవిధంగా చర్యలు తీసుకోవాలో కూడా తెలియచేస్తున్నామని తెలిపారు.

హితేష్ డెంటల్, ఇంప్లాంట్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు గురువారం విజయవాడ భ్రమరాంబపురంలో హితేష్ డెంటల్, ఇంప్లాంట్ సెంటర్‌ను ప్రారంభించారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన డెంటల్ ఆరోగ్య సేవలను అందించే లక్ష్యంతో డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ ను ఏర్పాటు చేసిన డాక్టర్ కోసనం సాయి హితేష్ కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆధునిక జీవనశైలి నేపథ్యంలో డెంటల్ ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఏర్పడిందని.. ఈ తరుణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, ఉపకరణాలతో దంత ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా నగర ప్రజలతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. సామాజిక సేవా దక్పథంతో

పేదలకు రాయితీ కల్పిస్తూ సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మిరియాల వెంకటేశ్వరరావు, మొహమ్మద్ ఇక్బాల్, కోసనం వి.కష్ణారావు, డాక్టర్ కోసనం హిత తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి అనుమంచిపల్లి గ్రామానికి చెందిన మాధంశెట్టి శ్రీనివాస్, అనూష రూ.10,116 విరాళంగా అందజేశారు. దాతలకు స్వామి వారి ప్రసాదాన్ని కార్యనిర్వహణాధికారి శ్రీరామవర ప్రసాదరావు అందజేశారు.

ఎస్‌టిపిఐ ఆధ్వర్యంలో స్టార్టప్ సదస్సు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: సాఫ్టువేర్ టెక్నాలజీ పార్కు ఆఫ్ ఇండియా (ఎస్‌టిపిఐ) ది ఇండస్ ఎంటర్‌ప్రెన్యూర్స్ సంస్థలు సంయుక్తంగా విజయవాడలో సదస్సు నిర్వహించినట్లు సంస్థ డైరెక్టర్ సీవీడీ రాంప్రసాద్ తెలిపారు. ఈ సదస్సులో యువతకు ఏవిధంగా ఉపాధి అవకాశలు కల్పించాలి, అలాగే సొంతంగా స్టార్టప్ కంపెనీలను ఎలా ఎక్కడ ప్రారంభించాలనే దానిపై చర్చించినట్లు తెలిపారు. ఈ సదస్సులో ప్రముఖ సాఫ్టువేర్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారని తెలియచేశారు. ముఖ్యంగా స్టార్టప్‌లు అంటే తొలుతగా కంపెనీని ప్రారంభించి వ్యాపారాభివృద్ధి సాధించేందుకు ఎలాంటి అవకాశాలు ఉన్నాయని వీటి ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఎలా విస్తరించాలనే దానిపై నిపుణులు తెలియచేశారని తెలిపారు. ఎఫ్‌ట్రానిక్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రామకృష్ణ, వైజాగ్ స్టార్టప్ కంపెనీ ప్రతినిధి రవి ఈశ్వరప్పు, కొత్త ఆవిష్కరణలు ఏవిధంగా చేయాలనే దానిపై వివరించారని తెలిపారు.

నేడు ప్రజా వేదిక

ప్రజాశక్తి-గంపలగూడెం: ఈ నెల 8వ తేదీ శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఉపాధి హామీ పనుల మండల అధికారి వేల్పుల వెంకటేశ్వరరావు తెలిపారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా జరిగిన పనులు, ఖర్చుల వివరాలపై ప్రజా వేదిక జరుగుతుందని, ఎన్టీఆర్ జిల్లా ఉపాధి హామీ పనుల ప్రాజెక్ట్ డైరెక్టర్ జె.సునీత ప్రిసైడింగ్ అధికారిగా పాల్గొంటారని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.